విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 2 మార్చి 2025 | 8 పేజీలు

ముఖ్యమంత్రి ఆపన్న హస్తం

విశాలాంధ్ర – చిత్తూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పెన్షన్ లబ్ధిదారుడికి ఆపన్న హస్తం ఇచ్చి వారి జీవనానికి భరోసా కల్పించారు. శనివారం గంగాధర నెల్లూరులో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య మంత్రి పాల్గొన్నారు. సందర్భంగా జీడి నెల్లూరు బీసీ కాలనీ నివాసం ఉంటున్న బాలికలు రక్షిత (10) హేమ శ్రీ (8) లు తల్లిదండ్రులు దూరం కావడంతో అవ్వ తాతల సంరక్షణలో ఉంటూ, గంగాధర్ నెల్లూరులో చదువుకుంటున్నారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా పిల్లల తాత కు పెన్షన్ ను ముఖ్యమంత్రి అందజేశారు.

– వార్త 2లో

నేడు స్థానికులకు శ్రీవారి దర్శన టోకెన్ల జారీ

విశాలాంధ్ర – తిరుమల కల్చరల్ : ప్రతి నెలా మొదటి మంగళవారం (మార్చి 04)స్థానికులకు కల్పించే దర్శనంలో భాగంగా మార్చి 02వ తేది ఆదివారం నాడు స్థానిక దర్శన కోటా టోకెన్లను టీటీడీ జారీ చేయనుంది. ఈ మేరకు తిరుపతి స్థానికులకు

2

ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ఇంటర్ పరీక్షలు మార్చి 1 నుండి ప్రారంభమైన నేపథ్యంలో తిరుపతి రూరల్ మండలం వేదాంతపురం పంచాయతీ పరిధిలోని శ్రీనివాస జూనియర్ కళాశాల ను తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ ఆకస్మిక తనిఖీ చేసి ఎలాంటి మాల్ ప్రాక్టీస్‌కు తావివ్వ కుండా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. శనివారం తిరుపతి రూరల్

2

కల్యాణ వైభోగమే...

- అంగరంగ వైభవంగా ఆది దంపతుల కల్యాణం

ఆకాశం పందిరిగా... భూ మండలం వేదికగా... సకల దేవతాగణాలు వీక్షిస్తుండగా... అశేష భక్తజన వాహిని మధ్య ఆదిదంపతుల కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. శనివారం వేకువ జామున 4.35గంటల ప్రాంతంలో జ్ఞానప్రసూనాంబదేవికి శ్రీకాళహస్తీశ్వరునిచే మాంగల్యధారణ కార్యక్రమం పూర్తయింది. ఇదే శుభ ఘడియలో ఆది దంపతుల సమక్షంలో పలువురు జంటలు వివాహం చేసుకుని ఒక్కటయ్యారు.

8లో

పశువైద్య విద్యార్థులకు స్టైఫండ్ పెంచకపోతే

ఉద్యమాలకు శ్రీకారం

- పశు వైద్య విద్యార్థులకు స్టైఫండ్ 7 వేల నుంచి 25 వేలుకు పెంచాలి
- వెటర్నరీ విద్యార్థుల న్యాయ పోరాటానికి ఏపీ రైతు సంఘం, ఐక్య విద్యార్థి సంఘాలు మద్దతు

2

సాయి నగర్ రెసిడెన్షియల్ ఏరియాలో

బ్రాందీ షాపులు పెట్టొద్దు : సిపిఐ

విశాలాంధ్ర–తిరుపతి: తిరుపతి రూరల్ మండలం సాయి నగర్ గ్రామపంచాయతీ రెసిడెన్షియల్ ఏరియాలో నూతనంగా ఏర్పాటు చేయదలచిన బ్రాందీ షాపును తక్షణమే నిలుపదలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి డిమాండ్ చేశారు.

– వార్త 2లో

ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రం తనిఖీ

(మొదటి పేజీ తరువాయి) మండలం వేదాంతపురం పంచాయతీ పరిధిలోని శ్రీనివాస జూనియర్ కళాశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్‌తో పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.పరీక్ష కేంద్రం నందు సీసీ కెమెరాల ఏర్పాటుతో అమరావతి ఇంటర్మీడియట్ బోర్డుకు అనుసంధానంతో పర్యవేక్షణ జరుగుతోందని, క్యాంపస్‌లో మెడికల్ సిబ్బంది క్యాంపు ఏర్పాటు,త్రాగునీరు, తగినంత వెలుతురు,బందోబస్తు అన్ని ఏర్పాట్లు ఉన్నాయని అధికారులు వివరించారు.ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పర్యవేక్షించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.చీఫ్ సూపరింటెండెంట్ ఛాంబర్ నందు సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణను కలెక్టర్ పరిశీలించారు.

ఉద్యమాలకు శ్రీకారం చుడతాం

(మొదటి పేజీ తరువాయి) విశాలాంధ్ర-తిరుపతి: స్థానిక గంధమనేని శివయ్య భవనం నందు ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పశు వైద్య విద్యార్థులకు స్టైఫండ్ పెంచాలని రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వెటర్నరీ విద్యార్థులు, ఏపీ రైతు సంఘం నాయకులు, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏఐవైఎఫ్, ఎన్ఎస్‌యుఐ, వైయస్సార్ విద్యార్థి విభాగం, ఎన్ఎల్ ఎస్ఎ, పిడిఎస్‌యు, బీసీ విద్యార్థి విభాగం, జయభారత్ విద్యార్థి విభాగం నాయకులు మాట్లాడుతూ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ, తిరుపతి విద్యార్థులకు ఇతర వైద్య కోర్సుల విద్యార్థులతో సమానంగా (బివిఎస్సి, ఏహెచ్, ఎంవిఎస్సి, పిహెచ్‌డి) విద్యార్థులకు స్టైఫండ్ పెంచాలని, శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ విద్యార్థులు చేస్తున్న నిరవధిక సమ్మెకు వెటర్నరీ విద్యార్థులకు సమానమైన పనికి సమానమైన వేతనం ఇచ్చేంతవరకు కూడా ఏ పోరాటానికైనా సిద్ధమవుతామని ఏపీ రైతు సంఘం, విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీకి చెందిన తిరుపతి, గన్నవరం, ప్రొద్దుటూరు, గరివిడి, తిరుపతి డైరీ టెక్నాలజీ విద్యార్థులు ఈనెల మూడవ తేదీ నుండి తమకు ప్రభుత్వం ఇచ్చే స్టైఫండ్ పెంచాలని దాదాపు 27 రోజులు క్లాసులు బహిష్కరించి శాంతియుత ఆందోళన చేస్తున్నారని వారు మాట్లాడారు. 2013 నుండి వెటర్నరీ విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చే స్టైఫండ్ కేవలం 7 వేలు, పీజీ విద్యార్థులకు నెలకు 9 వేలు, పిహెచ్‌డి విద్యార్థులకు 10 వేలు ఇస్తున్నారు. మెడికల్ విద్యార్థులకు నెలకు 25 వేలకు పైగా చెల్లిస్తున్నారు. పశు వైద్య విద్యార్థులకు వైద్యరంగంలోని విద్యార్థులకు స్టైఫండ్ అత్యధిక వ్యత్యాసం చూపడం సరికాదని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. పశు వైద్య విద్యార్థులు ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం చేయవలసి ఉంటుందని స్టాటిక్ ఫేస్, రొటేషన్ పేజ్‌లలో రాష్ట్రంలో వెటర్నరీ పాలీక్లినిక్ లకు వివిధ డైరీ ఫామ్ లకు, యానిమల్ డయాగ్నస్టిక్ ల్యాబ్ లకు, పశు శిక్షణ కేంద్రాలకు వెళ్ళాల్సి ఉంటుందని,ఆ సమయంలో వారు తామే సొంతంగా ఆహార ఏర్పాట్లు, ప్రయాణ ఖర్చులు భరించాల్సి ఉంటుంది. ఇదంతా అధిక వ్యయ ప్రయాసలతో కూడుకున్నది. కానీ ప్రభుత్వం ఇచ్చే స్టైఫండ్ 7 వేల రూపాయలు సరిపోవని విద్యార్థులు ఆందోళన చెందుతున్నా వారి భవిష్యత్తును ఈ ప్రభుత్వం గాలికి వదిలేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. సదరు సమస్యను గత ప్రభుత్వ హయాంలో కూడా 2022 మార్చి నుండి 26వ తేదీ వరకు విద్యార్థులు క్లాసులు బహిష్కరించి ఆనాటి ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. అప్పటి పశుసంవర్ధక శాఖ మంత్రి సిరి అప్పలరాజు విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తామని స్వయంగా గన్నవరం పశు వైద్య కళాశాలకు వచ్చి, హామీ ఇచ్చారు. ఆ హామీని వారి ప్రభుత్వ హయాంలో అమలు చేయలేదని వారు మాట్లాడారు. ప్రస్తుతం పశు వైద్య విద్యార్థులు సమస్యలను తిరిగి కూటమి ప్రభుత్వం దృష్టికి తెస్తున్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇంత తక్కువ స్టైఫండ్ లేదు. 14 వేల నుండి 24 వేల వివిధ రాష్ట్రాల్లో ఇస్తున్నారు. 2013లో విద్యార్థులు చెల్లించే ఫీజు రూ.10,900 ఉంటే, 2025లో రూ.47,500 పెరిగింది. కానీ ప్రభుత్వం బి.వి.ఎస్.సి, విద్యార్థులకు స్టైఫండ్ ఇప్పటికీ 7 వేలు మాత్రమే ఉంది. ప్రతి సంవత్సరం పెరుగుతున్న ఖర్చుల ప్రకారం 10 శాతం అంటే నెలకు 700 పెరగాలి, అదేవిధంగా పెరుగుతున్న ఇన్‌ఫ్లేషన్ 7 శాతం ప్రకారంగా చూసినా కనీసంగా నెలకు రూ.500 లుగా పెరగాలి. కానీ గత 13 సంవత్సరాలు స్టైఫండ్ పెంచకుండా ఉండటం ఏమాత్రం న్యాయబద్ధం కాదు అని హెచ్చరించారు. వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారు సైతం విద్యార్థుల స్టైఫండ్ పెంచాలని కూటమి ప్రభుత్వానికి సిఫారసు చేశారు. కావున వెంటనే ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పశు వైద్య విద్యార్థులకు న్యాయమైన కోరికలను తక్షణమే పరిష్కరించాలని లేని పక్షంలో ఏపీ రైతు సంఘం, ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. పశు వైద్య విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే ఎమ్మెల్యేల నివాసాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పశు వైద్య విద్యార్థులు నజ్జర్ ఖాన్, పవన్ నాయక్, వరలక్ష్మి, ప్రవీణ, ఏపీ రైతు సంఘం నాయకులు హేమలత, గోవిందస్వామి, గోపాల్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఉదయ్ కుమార్, ప్రవీణ్ కుమార్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అక్బర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ, వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు ఓబుల్ రెడ్డి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు శివ బాలాజీ, ఎన్ఎల్ఎస్ఎ వ్యవస్థాపకులు సుందర్ రాజ్, బీసీ విద్యార్థి విభాగం నాయకులు తిరుమలేష్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు లోకేష్ ఐక్య విద్యార్థి సంఘ నాయకులు చంద్ర నాయక్, మోహన్, తేజ, బాల, పూర్ణ, విక్రమ్, ఓం రాజ్,చంగల్‌రెడ్డి, వినోద్, రవితేజ, బాలాజీ నాయక్, విష్ణు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి అపన్న హస్తం

(మొదటి పేజీ తరువాయి) ఈ సందర్భంగా పిల్లల సంరక్షణ కష్టంగా మారిందని ,మా మనవరాళ్లను ను చదివించాలని,ఇందుకు సాయం చేయాలని,మాకు సొంతం ఇల్లు లేదని,ఇల్లు మంజూరు చేయాలని,మా జీవనోపాధి నిమిత్తం ఆవుల పెంపకం నకు ఆర్థిక సాయం చేయాలని పెన్షన్ లబ్ధిదారుడి భార్య సెల్వి ముఖ్యమంత్రి కి విన్నవించారు.వారి పరిస్థితిని విన్న ముఖ్యమంత్రి ఆ చిన్నారులకు ఒక్కొక్కరికి రెండు లక్షల చొప్పున ఫిక్స్ డిపాజిట్ చేయడంతో పాటు మిషన్ వాత్సల్య పథకం కింద ఒక్కొక్కరికి ప్రతి నెలా రూ.4వేలు చొప్పున ఇద్దరూ ఆడపిల్లలకు మొత్తం రూ.8 వేలు ఆర్థిక సాయం చేస్తామని, ఆ వృద్ధులకు జీవనోపాధి కోసం రెండు పాడి ఆవులను కొన్ని ఇవ్వాలని, పక్కా గృహం మంజూరు చేయాలంటూ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు సంబంధించిన పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం దళితవాడలో శ్రీనివాసులు అని లబ్ధిదారునికి సైతం ముఖ్యమంత్రి పెన్షన్ అందజేసి వారి యోగక్షేమలను అడిగి తెలుసుకున్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి రాంప్రసాద్ రెడ్డి, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గు మళ్ళ ప్రసాదరావు, ప్రభుత్వ విప్ మరియు జీడీ నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి.ఎం థామస్, సెర్ప్ సీఈఓ కరుణ,జిల్లా కలెక్టర్ సమిత్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

గంగాధర్ నెల్లూరుకు సిఎం వరాల జల్లు

విశాలాంధ్ర –చిత్తూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గంగాధర్ నెల్లూరు నియోజకవర్గానికి వరాల గురిపించారు. శనివారం సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గంగాధర నెల్లూరులో నిర్వహించిన ప్రజా వేదిక లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ థామస్ నియోజకవర్గంలోని పలు సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ముఖ్యమంత్రి గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో రెండువేల ఎకరాలలో పారిశ్రామిక వాడ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ పారిశ్రామిక వాడ ఏర్పాటుతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందడంతోపాటు ఉపాధి అవకాశాలు కలుగుతాయి అన్నారు. అలాగే ఎన్టీఆర్, కృష్ణ సాగర్ జలాశల అభివృద్ధికి చర్యలు తీసుకోవడంతో పాటు ఈ మిగులుజాలను చెరువులకు అనుసంధానం చేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో గురుకుల పాఠశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, పెనుమూరు లో డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామన్నారు. మామిడి రైతుల శ్రేయస్సు కోసం మ్యాంగో బోర్డు ఏర్పాటుకు కృషి చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు ఎంపీ ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

బ్రాందీ షాపులు పెట్టొద్దు

(మొదటి పేజీ తరువాయి) తిరుపతి శ్రీ పద్మావతి బైరాగిపట్టెడ రోడ్డు నుండి అవిలాలకు పోయే దారిలో రెసిడెన్షియల్ ఏరియాలో మధ్య బ్రాందీ షాప్ పెట్టడాన్ని సాయి నగర్ గ్రామ ప్రజలు హాస్టల్లో నివాసం ఉంటున్న విద్యార్థులు పెద్ద సంఖ్యలో బ్రాందీ షాపుకు వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు ఈ ధర్నా నుద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ తిరుపతి రూరల్ సాయి నగర్ గ్రామపంచాయతీ లో తిరుమల తిరుపతి దేవస్థానం లో పనిచేస్తున్న ఉద్యోగులు పనిచేసే విశ్రాంతి తీసుకుంటున్న ఉద్యోగులు పెద్ద సంఖ్యలో ఇక్కడ నివాసం ఉంటున్నారని అదే పద్ధతులలో ఓ పక్క 50వేల మంది పైగా అప్పులు తీసుకుంటున్నటువంటి ఇండియన్ బ్యాంకు మరోపక్క 60 పడకల హాస్పిటల్ సుమారు మూడు స్కూల్లు ఇక్కడ నడుపుతున్నా యని ఇలాంటి ప్రాంతంలో బ్రాందీ షాప్ పెట్ట డానికి ఎక్సైజ్ అధికారులు ఎలా అనుమతిని మంజూరు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు మహిళలు రోజు వెయ్యి మంది అప్పులు కోసం ఇదే దారిలో వచ్చి బ్యాంకులో డివైడర్ పైన కూర్చుంటారని ఇక్కడ మద్యం తాగి రోడ్డు మీదనే విచ్చలవిడి గా అసాంఘిక చర్యలు పెరిగిపోయి శాంతి భద్రతలకు విఘాతం కలిగే ప్రమాదం ఉన్నందున ఇక్కడ బ్రాందీ షాపు అనుమతిని రద్దు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ ధర్నా కార్యక్రమం సాయి నగర్ గ్రామపం చాయతీ సర్పంచ్ డివి రమణ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య కే రాధాకృష్ణ నగర కార్యదర్శి జే విశ్వనాథ్ జిల్లా సమితి సభ్యులు ఎన్ శ్రీరాములు వైయస్ మణి ఏఐటియుసి నగర నాయకులు అల్లాబక్షు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి దర్శన టోకెన్ల జారీ

(మొదటి పేజీ తరువాయి) మహతి ఆడిటోరియంలోని కౌంటర్లలోను, తిరుమల స్థానికులకు బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్లో మొదట వచ్చిన వారికి మొదటి ప్రాతిపదికన ఉదయం 5 గంటల నుండి శ్రీవారి దర్శన టోకెన్లు జారీ చేయనున్నారు. ఈ విషయాన్ని గమనించి తిరుపతి అర్బన్, తిరుపతి రూరల్, చంద్రగిరి, రేణిగుంట మండలాలకు చెందిన స్థానిక భక్తులు ఆధార్ కార్డు చూపించి టోకెన్లు పొందాల్సిందిగా విజ్ఞప్తి చేయడమైనది.

ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలి

విశాలాంధ్ర- తిరుపతి : పాకాల మార్కెట్ యార్డ్ నందు అమ్మ ఆటో యూనియన్ సంఘం బహిరంగ సమావేశం జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శివ గారు జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రకాష్ గారు హజరయ్యారుజిల్లా ఆటో యూనియన్ కార్యదర్శి ఎన్. శివ .డిమాండ్ అమ్మ ఆటో స్టాండ్ డ్రైవర్ల సర్వసభ సమావేశం సంఘ అధ్యక్షులు రహీం అధ్యక్షతన జరిగినది. జిల్లా కార్యదర్శి ఎన్.శివ మాట్లాడుతూ ఎన్నికల్లో చంద్రబాబు. పవన్ కళ్యాణ్. లోకేష్. ముగ్గురు రవాణా రంగంలో ఉన్న అనేక హామీలు ఇచ్చి ఎన్నికల్లో గెలుపొంది 8 నెలలు అవుతున్న ఇంతవరకు ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నెరవేర్చికార్మికుల సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు ఈనెల 4వ తేదీన ఆటో కార్మికులు అన్ని జిల్లా మండల కేంద్రాల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని నిరసన కార్యక్ర మాలు చేపట్టాలని రాష్ట్ర ఆటో యూ నియన్ పిలుపునిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చిన్ని నాయకులు వాసు అమిదుల్ల ఖాన్ ముషీర్ మంచూర్ అలీ పురుషోత్తం ఖాదర్ శీను తదితరులు పాల్గొన్నారు.

హనుమంతు వాహనంపై వెంకన్న కటాక్షం

– ఉదయం కల్పవృక్షంపై ఊరేగిన దేవదేవుడు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం తొండమాన్ పురంలో టీటీడీ అనుబంధ ఆలయమైన శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. నాలుగవ రోజు శనివారం రాత్రి శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి హనుమంతు వాహనంపై ఆసీనులై నాలుగు మాడవీధుల్లో విహరించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి అమ్మవార్లకు కర్పూర హారతులు ఇచ్చి తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఉదయం కల్పవృక్ష వాహనంపై ఊరేగుతూ భక్తులకు అభయమిచ్చారు. భక్తులు అడుగడుగునా స్వామి అమ్మవార్లకు నీరాజనాలు పలికారు. సాయంత్రం ఆలయ అర్చకులు ఆలయంలో స్వామి అమ్మవార్ల ఊంజల సేవ శోభాయమానంగా నిర్వహించారు. అనంతరం రాత్రి శ్రీదేవి భూదేవి సమేతంగా స్వామివారు నాలుగు మాడవీధుల్లో విహరించారు. అనంతరం ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా ఏకాంత సేవ నిర్వహించారు.నేడు కళ్యాణోత్సవం శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సాయంత్రం 5నుంచి 7 గంటల వరకు స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవ కార్యక్రమం ఉంటుంది. రాత్రి 7.30 నుంచి 9 గంటల వరకు తనకు ఇష్టమైన గరుడ వాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఉదయం స్వామి వారు మోహిని అవతారంలో పల్లకిలో ఊరేగనున్నారు. ఆలయ అధికారులు స్వామి గరుడ సేవకు ఏర్పాట్లు పూర్తి చేశారు.

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION): KAIKALURU

I.A.No. 360/2023 in O.S.No.47/2018

1. Chavali Brahmaramba
2. Tippabhotla Suguna Janaki (Died)
3. Chavali Sankara Sastry
4. Tippabhotla Mounika.

- Petitioners/Plaintiffs

AND

1. Chavali Suryanarayana Murthy
2. Chavali Venkata Rama Gopala Krishna Murthy
3. Guduru Annapurna (Died)
4. Jakka Sivannarayana
5. Chavali Surya Kumari
6. Chavali Naga Lakshmi (Died)
7. Chavali Lakshmi Syamala Prasunamba
8. Iluri Devi @ Parvathi Subba Lakshmi
9. Mamillapalli Vijaya Lakshmi
10. Chavali Saradha Devi.

- Respondents/Defendants

To :

R-8. Iluri Devi @ Parvathi Subba Lakshmi, W/o. Gopala Krishna, C/o. Tada Village of Tirupati District, Tirupati JCJC.. R/o. Tada

R-9. Mamillapalli Vijaya Lakshmi W/o.M.V Satya Kumar, R/o. D.No.2-49, Near Dogala Mandapam, Kaikalur Bypass, Eluru Town and Mandal, Eluru District, Eluru JCJC

పై నెంబరు దావాను వాదులు ప్రతివాదులపై పార్టీషన్ నిమిత్తం దాఖలు చేసియున్నారు. ఇట్టుండగా 3వ ప్రతివాది చనిపోయినందున వారి వారసులుగా **8, 9, 10 ప్రతివాదులను** యాడ్ చేయమని పిటీషన్ దాఖలు చేసియున్నారు. సదరు **పిటీషన్‌లో 8, 9వ** రెస్పాండెంట్లకు నోటీసులు పంపినను **8, 9వ రెస్పాండెంట్లు** పుచ్చుకొనక కాలయాపన చేయుచున్నందున పబ్లికేషన్ ద్వారా నోటీసులు అమలుకు శ్రీ కోర్టువారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. సదరు ఉత్తర్వుల ప్రకారం మీరు **ది.10.03-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు** పైకోర్టు నందు స్వయముగా గానీ, వకీలు గారి ద్వారా గానీ హాజరై అక్షేపణలున్న తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తదుపరి ఉత్తర్వులు పొందబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)

జి.ఉదయ్ శంకర్, పి.పవన్నాంత్
పిటీషనర్ల తరపు న్యాయవాదులు,
9490339161

తేది : 28-02-2025

రెచ్చిపోతున్న వైన్ షాప్ యాజమానులు

నువ్వా ..నేనా అని విచ్చలవిడిగా బెల్ట్ షాప్‌లో వ్యాపారాలు జోరు

కూటమి ప్రభుత్వం ఆదేశాలను మాకు వర్తించదు అంటున్న బెల్ట్ షాప్ యాజమాన్యం - ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్లక్ష్యంకి వైనం

విశాలాంధ్ర - పుత్తూరు : పుత్తూరు మున్సిపల్ పరిధిలో ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు ఈ రాష్ట్ర కూటమి ప్రభుత్వం కొన్ని ఆదేశాలు జారీచేసిన పుత్తూరు నారాయణవనం వడమల పేట ఈ మండలాలకి బెల్ట్ షాప్ యాజమాన్లకి ఈ కూటమి ప్రభుత్వం ఆదేశాలు మాకు వర్తించదని ఇష్టం వచ్చినట్టుగా అమ్ముకోవచ్చని తాను సైలంలో వ్యవహరిస్తున్నారు దీనికి తోడు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం వారు ఇష్టం వచ్చినట్టుగా వ్యవహరిస్తున్నారు బెల్ట్ షాపులు ఉదయం 10 నుంచి రాత్రి 10 వరకు ఈ రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలు దారి చేసిన ఈ మూడు మండలాలకు మాత్రం ఈ నిబంధనలో మాకు వర్తించదని శైలంతో వ్యవహరిస్తున్నారు ఉన్నత శాఖ అధికారులు తన కంటి చూపుల్లోనే అన్ని జరుగుతుందని స్థానికులు వాపోతున్నారు కొన్ని బెల్ట్ షాపులు మాత్రం వేకువ జామున 5 గంటలకే బెల్ట్ షాపు జోరుగా నడుస్తున్నాయి సంవత్సరం శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన చూచుచున్నట్టు వ్యవహరిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిం చిన శాఖ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు ప్రజాసంఘాలు హెచ్చరిస్తున్నారు చర్యలు తీసుకోలేక పోతే సంబంధించిన శాఖ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని ప్రజాసంఘాలు స్థానికులు హెచ్చరిస్తున్నారు.

చిత్తూరు ఎంపీని ప్రశంసించిన సీఎం

విశాలాంధ్ర -చిత్తూరు: చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాద్ రావను రాష్ట్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రశంసించారు. శనివారం గంగాధర నెల్లూరు జరిగిన ప్రజా వేదికలో పాల్గొన్న ముఖ్యమంత్రి చిత్తూరు ఎంపి సేవలను ప్రత్యేకంగా కొనియాడుతూ అభినందించారు. చిత్తూరు ఎంపీ ఉన్నతమైన ఉద్యోగంలో ఉంటూ నిష్పక్షపాతంగా ప్రజా సేవ చేయాలన్న సంకల్పంతో ముందుకు రావడం గొప్ప విషయమని తెలిపారు. ప్రజలకు సేవ చేయాలన్న తపన ఆయనలో ఉందని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్న పట్టుదల కలిగిన వ్యక్తిని, ఆయన సేవలను సద్వినియోగం చేసుకోవాలని , ఇదే స్ఫూర్తితో మిగతా వారు కూడా పనిచేయాలనిఈ సందర్భంగా ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా గంగాధర్ నెల్లూరు ఎమ్మెల్యే థామస్ కు ముఖ్యమంత్రి పరోక్షంగా చురకలండించారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని, ప్రజలు ఎంతో నమ్మకంతో ఓటు వేసి గెలిపించాలని ఈ విషయాన్ని గుర్తించుకొని అందరిని సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని సీఎం సూచించారు.

రంజాన్ నెల ప్రారంభ శుభాకాంక్షలు

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల టిడిపి నాయకులు కిషోర్ గౌడ్ రంజాన్ నెల ప్రారంభమైన సందర్భంగా ఈరోజు ముస్లిం సోదరులకు రంజాన్ నెల శుభాకాంక్షలు తెలిపారు ఎంతో పవిత్రమైన రంజాన్ నెల ఈరోజు చాన్ చూసినప్పటి నుంచి ప్రారంభమవుతుందని ఈరోజు నుండి 30 రోజులపాటు ముస్లిం సోదరులు ఎంతో కఠోర మైన రోజా దీక్షను పాటిస్తారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు మండల ముస్లిం సోదరులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు

బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - పుత్తూరు : వడమాలపేట మండలంలో ఉన్నత బాలుర జడ్.పి.హై స్కూల్ నందు శనివారం ఉదయం భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం నిర్వహించడం జరిగినది.బాలికల సంరక్షణ, బాల్య వివాహాలు జరగకుండా,బాలల అక్రమ రవాణా ఎలా అరికట్టాలి అనీ పిల్లలు సైకిల్ ర్యాలీ చేశారు. ఎం ఈ ఓ లు పద్మావతి,తులసిరాం, ఉపాధ్యాయ బృందం, ఐసిడిఎస్ సూపర్వైజర్ రోజా రమణి ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య పరిరక్షణకై పరిసరాల పరిశుభ్రత

విశాలాంధ్ర - పాకాల : ఆరోగ్య పరిరక్షణకై పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని ఈ ఓ పి ఆర్ డి శశిరేఖ తెలిపారు. శనివారం పాకాల మండలంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా శశిరేఖ మాట్లాడుతూ మనిషి ఆరోగ్యంగా జీవించాలంటే పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని తెలియజేశారు. ఇళ్లలోని తడి చెత్త పొడి చెత్తను వేరుచేసి ఇంటి సమీపంలోకి వచ్చే హరిత కార్మికులకు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు గ్రామ కార్యదర్శులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరామకృష్ణ పరమహంస జయంతి

విశాలాంధ్ర - పాకాల : రామకృష్ణ పరమహంస 191జయంతిని శనివారం పాకాల పట్టణంలోని శ్రీరామకృష్ణ పరమహంస మందిరంలో శ్రీరామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు రామచంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఉదయం మహిళలు శ్రీరామకృష్ణ అష్టోత్తర శతనామావళి నిర్వహించారు .అనంతరం స్వామి భాస్కరానంద హెూమ క్రతువును చేశారు. అష్టావధాని మురళి రామకృష్ణ పరమహంస యొక్క గొప్పతనాన్ని తెలియజేశారు.నేటి సమాజానికి రామకృష్ణుడు శారదాదేవి,వివేకానంద స్వామి ఆదర్శమని,వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని మానవసేవయే మాధవసేవ అని,ప్రతి పేదవాడికి సేవ చేయడంలో భగవంతుడికి సేవ చేయడం అవుతుందని తెలిపారు.గృహస్థ ధర్మం నిర్వహిస్తూనే పాదమార్థిక సేవ చేయవచ్చునని ఇది రామకృష్ణుని చూపిన మార్గమన్నారు..ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు ఎన్.పరంధామ నాయుడు, సాత్యకి,సుధాకర్ రెడ్డి,దొరసామి నాయుడు,ధనుంజయులు,తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్కో ఏఈ గా శివకుమార్ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - గుడిపాల : గుడిపాల మండలం నూతన ట్రాన్స్కో ఏఈగా శివకుమార్ శనివారం కొత్తపల్లి సెక్షన్ విద్యుత్ శాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు ఈయన ఇదివరకు చిత్తూరు టౌన్ మిట్టూర్ సెక్షన్ నందు సబ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తూ పదోన్నతి పై గుడిపాల మండల ఏఈగా బదిలీపై వచ్చారు ఇదివరకు ఇక్కడ ఇన్చార్జిగా కరీముల్లా ఖాన్ విధులు నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా నూతన ఏ ఈ శివకుమార్ మాట్లాడుతూ మండలంలో రైతుల యొక్క విద్యుత్ శాఖకు సంబంధించిన సమస్యలను సత్వరం పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు అనంతరం నూతన ఏఈ గా బాధ్యతలు స్వీకరించిన శివ కుమార్ ను విద్యుత్ శాఖ సిబ్బంది ఘనంగా సన్మానించారు.

చిత్తూరులో పింఛన్లను పంపిణీలో ఎంపీ, ఎమ్మెల్యేలు

విశాలాంధ్ర -చిత్తూరు : చిత్తూరులోని ఎనిమిదో డివిజన్లో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను శనివారం ప చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు , చిత్తూరు శాసనసభ్యులు గురుజాల జగన్మోహన్ లు పంపిణీ చేశారు. ఎనిమిదో డివిజన్లో లబ్ధిదారి ఇంటికి నేరుగా వెళ్లి పెన్షన్లను అందించి వారి స్థితిగతులను ఆరా తీశారు.కూటమి ప్రభు త్వం ప్రజలకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ అముద, చుడా చైర్పర్సన్ హేమలత, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు తదితరు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - పాకాల : ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐట ీయూసీ జిల్లా కార్యదర్శి శివ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక పట్టణంలోని మార్కెట్ యార్డ్ నందు అమ్మ ఆటో యూనియన్ సంఘం అధ్యక్షులు రహీం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శివ జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రకాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి శివ మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ,లోకేష్. ముగ్గురు రవాణా రంగ కార్మికుల కోసం అనేక హామీలు ఇచ్చారని ఎన్నికల్లో గెలుపొంది 8 నెలలు గడిచినా ఇంతవరకు ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నెరవేర్చికార్మికుల సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు ఈనెల 4వ తేదీన ఆటో కార్మికులు అన్ని జిల్లా మండల కేంద్రాల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని నిరసన కార్యక్రమాలు చేపట్టాలని రాష్ట్ర ఆటో యూ నియన్ పిలుపునిచ్చిందన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చిన్ని నాయకులు వాసు , అమిదుల్ల ఖాన్ ,ముషీర్ , మంచూర్ అలీ ,పురుషోత్తం , ఖాదర్ ,శీను తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీ- ఇద్దరి మృతి

- ఒకరి పరిస్థితి విషమం

విశాలాంధ్ర -చిత్తూరు: బైరెడ్డిపల్లి మండలం ఆలపల్లి పంచాయతీ మూగనపల్లికి చెందిన రవితేజ 21 తులసమ్మ 43 లారీ గుద్దడంతో అక్కడికక్కడే మృతి చెందారు పవన్ కళ్యాణ్ 23 ప్రాణాపాయ స్థితిలో కుప్పం పి ఈ ఎస్ ఆసుపత్రి లో చేర్పించారు శనివారం సాయంత్రం కుప్పం నుండి బైరెడ్డిపల్లికి రవితేజ అతని తల్లి తులసమ్మ పవన్ కళ్యాణ్ ద్విచక్ర వాహనంలో వస్తుండగా శాంతిపురం మండలం మఠం వద్ద లారీ ఢీకొని తల్లి కొడుకులు అక్కడికక్కడే మృతి చెందారు ఇదే ఊరికి చెందిన పవన్ కళ్యాణ్ ప్రాణాపాయ స్థితిలో కుప్పం హాస్పిటల్లో చేర్పించారు అతని పరిస్థితి విషమంగా ఉందని అక్కడి డాక్టర్లు తెలిపారు ఈ ప్రమాదం జరగడం వల్ల మూగనపల్లి ప్రజలు శోకసంద్రంలో మునిగారు

బడ్జెట్లో ఉద్యోగస్తులకు మొండిచేయి

- నియోజకవర్గం పెన్షనర్ల సంఘం అధ్యక్షులు ఎన్ .సోమచంద్రారెడ్డి



విశాలాంధ్ర - పలమనేరు : రాష్ట్ర శాసనసభలో ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఉద్యోగస్తులకు మొండి చేయి చూపారని పలమనేరు నియోజకవర్గం పెన్షనర్ల సంఘం అధ్యక్షులు ఎన్ సోమచంద్రారెడ్డి ఆరోపించారు. ఉద్యోగస్తులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న బకాయిలు చెల్లింపు మాట ఏమో గాని పి.ఆర్ .సి, ఐ. ఆర్ , డి.ఏ విడుదల వాటికి కూడా ఎటువంటి కేటాయింపులు కేటాయించకపోవడం దురదృష్టకరమన్నారు. గత ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తే ఐ.ఆర్ తో నిమిత్తం లేకుండా జూలై 2024 నుండి పి. ఆర్ .సి ఇస్తామని ప్రకటించారు. ఈ బడ్జెట్లో ఆ ప్రస్తావనే లేదు. ఇప్పటికైనా మలివిడత కేటాయింపుల్లో నైనా ఈ అంశాలన్నిటిపై కేటాయింపులు చేసి ఉద్యోగుల ఆశలు నెరవేర్చాలన్నారు. అదేవిధంగా విద్యారంగానికి కేటాయింపులు పెంచాలన్నారు.

మా మనవడిని చంపేశారు - మా మనవ రాలినైనా దక్కించండి

తండ్రితో పాటు, మిన్నంటిన అవ్వ, తాతల రోదన - గ్రామస్తులతో పాటు రోడెక్కిన కిరణ్ కుటుంబం

విశాలాంధ్ర- కార్వేటినగరం : మా మనవుడ్ని చంపేశారు. కనీసం తన మనవరాలునైనా మాకు దక్కించండని కొల్లాగుంట దళితవాడకు చెందిన కిరణ్ కుటుంబ సభ్యులు శనివారం రొడ్డెక్కారు. గ్రామస్తుల కథనం మేరకు వివరాలిలా... కొల్లాగుంట దళితవాడకు చెందిన కిరణ్ తమిళనాడులోని పళ్లిపట్టు గ్రామానికి చెందిన నిషా ఇద్దరు కలిసి గత పది సంవత్సరాల క్రితం కులాంతర వివాహ చేసుకున్నారు. వారికి సుస్మిత(8), మోటు(6) ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే గత నెల రోజుల క్రితం ఇద్దరి పిల్లలతో కలసి నిషా మేల్పరవతూరు ఆలయాని వెళ్లి అక్కడ నుంచి డిల్లీలో ఉన్న తన తల్లిదండ్రుల వద్దకు వెళ్లి పోయింది. దీంతో భార్య కావాలని పెద్దల సహాయంతో ఎంత ప్రయత్నించినా ఆమె రాక పోవడంతో పాటు శనివారం కుమారుడు మోటు మృతి చెందినట్లు వీడీయోకాల్ ద్వారా తెలియజేయడంతో ఆగ్రహానికి గురైన కుటుంబ సభ్యులు. మా మనవడ్ని కావాలని వాళ్లే చంపేశారని, అదే విధంగా తన మనవరాలు తమపై బెంగపెట్టుకుని ముఖం వాచి పోయి అనారోగ్యపాలైనట్లుందని ఉన్నత అధికారులు స్పందించి మా మనవరాలునైనా తమకు అప్పగించాలని రోదిస్తూ తమ బిడ్డ మృతికి కారకులైన వారిని శిక్షించాలని గ్రామస్తులతో పాటు కొల్లాగుంట దళితవాడ వద్ద చిత్తూరు-పుత్తూరు జాతీయ రహదారిపై రోడ్డుపై రాళు ,,చెట్ల కొమ్మలను వేసి ధర్నా చేపట్టారు. జిల్లా అధికారులు వచ్చి తమకు న్యాయం చేసేంత వరకు ధర్నాను విమరించ బోమని భీష్మించి కూర్చున్నారు. దీంతో సమాచారం అందుకున్న పోలీలు రంగ ప్రవేశం చేసి న్యాయం జరిగేలా చూస్తామని కుటుంబ సభ్యులకు నచ్చచెప్పి ధర్నాను విరమింప చేసి రాక పోకలను పునరుద్ధించారు.

చెవిరెడ్డి మోహిత్ రెడ్డి,హర్షిత్ రెడ్డిలకు అభినందనలు

-ఘనంగా సత్కరించిన యల్లమంద యువకులు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : చంద్రగిరి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సూచనల మేరకు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులుగా నియమితులైన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అభినందనలు తెలిపారు.ఎర్రావారిపాళెం మండలం యల్లమంద గ్రామానికి చెందిన యువకులు తుమ్మలగుంటకు చేరుకుని నూతన అధ్యక్షుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డితో పాటు నియోజకవర్గం పార్టీ ఇన్ చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలను గజమాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం మీ నాయకత్వంలో పార్టీ బలోపేతానికి కష్టపడి పనిచేస్తామని యువకులు హామీ ఇచ్చారు.అనంతరం మోహిత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ జేజేలు పలికారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి,యువజన విభాగం నేతలు ఓబుల్ రెడ్డి,కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెంగల్ రెడ్డి,మదనమోహన్ రెడ్డి, భాను వర్ధన్ నాయుడు,రెడ్డి ప్రసాద్ నాయుడు,సుబ్రమణ్యం నాయుడు,వినోద్ నాయుడు, జుబేర్,వీరనాగేంద్ర,తేజేశ్వర్ రెడ్డి, వెంకటరమణ,ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్తులు అంతస్తులు ఉంటేనే బీసీ లోన్లు

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : బైరెడ్డిపల్లి మండల కేంద్రంలోని పంచర్ అంగడి రాజేష్ డబ్బులు ఆస్తులు ఉంటేనే బీసీ రుణాలు ఇస్తారని తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఇతను బీసీ గాండ్ల సామాజిక వర్గానికి చెందినవాడు. గత కొన్ని సంవత్స రాలుగా బీసీ రుణాల కోసం అప్లై చేస్తున్నాడు. ఎప్పుడు ఇంటర్వ్యూలకు పిలిచినా బ్యాంకు డిపాజిట్లు ఉన్నాయా, ఇల్లు ,పొలాలు ఉన్నాయా అంటూ బ్యాంకు మేనేజర్లు సవాలక్ష ప్రశ్నలు సంధిస్తున్నారని ఆయన తెలిపారు. ఆస్తులు అంత స్తులు ఉంటే బీసీ లోన్లకు అప్లై చేసుకుంటారా అంటూ అత ను ప్రశ్నించాడు. అందుకే ఈసారి తను బీసీ కార్పొరేషన్ లోన్లకు అప్లై చేయలేదని తనకు సంపాదన భాగానే ఉందని, కష్టపడి బతికే వారికి బీసీ రుణాల అవసరమే ఉండదని, ఆయన తెలిపారు. రాజేష్ ను స్ఫూర్తిగా చేసుకుని ప్రతి ఒక్క రూ బీసీ రుణాలపై ఆధారపడకుండా తమ కష్టాన్ని నమ్ము కుంటే విజయం సాధించవచ్చు అని కొందరు తెలియజేస్తున్నారు.

శ్రీ కనక దుర్గమ్మ దేవాలయంలో ప్రారంభమైన కుంభాభిషేక వేడుకలు

విశాలాంధ్ర - పలమనేరు : పట్టణంలో వెలసిన శ్రీ కనకదుర్గ మాత కుంభాభిషేక మహోత్సవమునకు శనివారం మధ్యాహ్నం కాణిపాక దేవస్థానం నుండి అమ్మవారికి పట్టు వస్త్రాలు పసువు కుంకుమ గాజులు ప్రసాదాలు మొదలైన కానుకలు లభించినాయి. శ్రీ కాణిపాక వరసిద్ది వినాయక స్వామి వారి దేవస్థానం ఈవో పెంచల కిషోర్ మరియు ఏఈఓ రవీంద్ర బాబు గారి చేతుల మీదుగా శ్రీశ్రీశ్రీ కనకదుర్గాదేవి అమ్మవారికి చీర పట్టు వస్త్రములు మరియు గాజులు పసువు కుంకుమ అందించడం జరిగింది -ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ సభ్యులు తిరుమలయ్య , ఎంటివి స్వామి, డి .త్యాగరాజులు మొదలగువారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాణిపాకం దేవస్థానం ఏవో మరియు ఏఈఓ లకు వారి వారిచే లభించిన అరుదైన గౌరవ కార్యక్రమమునకు పలమనేరు శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానం కమిటీ సభ్యులు ధన్యవాదములు తెలియజేశారు.

ఘనంగా బేటి పడావో, బేటి బచావో కార్యక్రమం

విశాలాంధ్ర-పలమనేరు : పట్టణంలో బాలికోన్నత పాఠశాల నందు ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా బేటి పడావో, బేటి బచావో కార్యక్రమం నిర్వహించినట్లు ఐసిడిఎస్, సూపర్వైజర్ నజ్మా తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు అంతర్జాతీయ మహిళ దినోత్సవం లో భాగంగా 1వ తేదీ నుండి 8వ తేదీ వరకు రోజుకో కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. అందులో భాగంగా పలమనేర్ పట్టణంలో బాలికోన్నత పాఠశాల హెడ్మాస్టర్ లత అధ్యక్షతన బాలికల చేత చెట్లు నటించడం అదేవిధంగా ఏజీ గర్ల్స్ ద్వారా బ్యానర్లు పట్టుకొని నినాదాలు చేయడంతో పాటు సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. బేటి పడావో, బేటి బచావో కార్యక్రమం భారతదేశంలో పది సంవత్సరాల క్రితం ప్రారంభమైందని దానికి అనుగుణంగా మార్చి 1వ తేదీ మొదట ప్రాధాన్యత కార్యక్రమముగా నిర్వహించమన్నారు. అనంతరం పట్టణంలోని రంగాపురం అంగన్వాడి కేంద్రంలో పిల్లల చేత చెట్లు నటించామని తెలిపారు. ప్రస్తుతం 8 రోజులపాటు మహిళా దినోత్సవ వారోత్సవాల్లో రోజుకో వినూత్నమైన కార్యక్రమాలు ద్వారా బాలికలకు, మహిళలకు మనోధైర్యంతో పాటు, పిల్లల చేత చెట్లు నాటించడం వలన పర్యావరణాన్ని పరిరక్షించడానికి అలవాటు పడతారన్నారు. బాలికలు, మహిళలు ధైర్యంగా సమాజంలో జరుగుతున్న అఘాయిత్యాలను ఎదుర్కోవాలనే విషయాలపై అవగాహన కల్పించారు. చేపట్టే కార్యక్రమాల ద్వారా స్థానికులు ఆకర్షించులై సమాజానికి మంచి చేయడానికి అలవాటు పడతారన్నారు. నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని దేశ, రాష్ట్ర, ప్రభుత్వాలు, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్లు కుప్పమ్మ, పద్మజ, అంగన్వాడి వర్కర్లు, చిలకమ్మ, లత, మహేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్

విశాలాంధ్ర - పుత్తూరు :పుత్తూరు మున్సిపాలిటీ 6వ వార్డు గాంధీనగర్ లో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెంచిన పింఛన్ లను ఒకటో తారీఖు లబ్ధిదారులు ఇంటి వద్దే అందజేయడం జరుగుతున్నది రు. 4 వేల రూపాయలు తీసుకుంటున్న అవ్వ -తాత ల కళ్ళల్లో ఆనందం కనబడుతోంది.. దివ్యాంగుల కుటుంబాల్లో ఆర్థిక భరోసా చూస్తు న్నాం..ప్రజలందరి బడ్జెట్ ను కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టింది అభివృద్ధి, సంక్షేమం కోసం సమపాళ్లలో కేటాయింపులు.. ఇచ్చిన హామీలు నెరవేర్చే విధంగా బడ్జెట్ లో కేటాయింపులు పేద, మధ్య తరగతి వర్గాల అభివృద్ధి, బడుగు,బలహీన వర్గాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది.పుత్తూరు మున్సిపాలిటీ 6వ వార్డు గాంధీనగర్ నందు లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి పింఛన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పుత్తూరు పట్టణ టీడీపీ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు, ప్రధానకార్యదర్శి ఎన్.ఎన్.ధనపాల్ ధనపాల్, రాష్ట్ర టీఎన్టీ యూసీ ఉపాధ్యక్షులు డి.ఎస్.గణేష్, చిత్తూరు జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు షణ్ముగరెడ్డి, ముస్లిం మైనారిటీ అధ్యక్షులు నబీ మస్తాన్, టీడీపీ నాయకులు బాబు, కె.హరి, బాబు నాయుడు, సాయి, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్లో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కేటాయింపులు పట్ల బీసీ వర్గాలు హర్షం

- టీడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : బడ్జెట్లో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కేటాయింపులు పట్ల బీసీ వర్గాలు హర్షం చేస్తున్నట్లు టీడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం శ్రీకాళహస్తి నియోజకవర్గం పార్టీ కార్యాలయం నందు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమీ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర పునర్నిర్మాణానికి పునాదిలా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా 2025 నుండి 26 ఆర్థిక సంవత్సరానికి 3,22 ,359 కోట్లు బడ్జెట్ పెట్టడం జరిగిందని తెలిపారు. ఆ బడ్జెట్లోబడ్జెట్లో వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యతను ఇచ్చి బడ్జెట్లో కేటాయించారని, బీసీలు అభివృద్ధికి 47,456 కోట్లు, మైనార్టీలకు 5,434 కోట్లు, ఎస్సీలకు 15, వేల కోట్లు ఎస్టీలకు 8,159 కోట్లు, అన్నదాత సుఖీభవ పథకం కింద 6300 కోట్లు కేటాయించి ప్రతి రైతుకి 20 వేల రూపాయలు ఇవ్వడానికి పూనుకోవడం జరిగిందన్నారు. అలాగే గ్యాస్ సిలిండర్లు ఉచిత పథకానికి 2,600 కోట్లు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కింద 27,518 కోట్లు కేటాయించి కూటమీ ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. గత వైసిపి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఒక బిడ్డకే ఇచ్చి అమ్మ ఒడి పేరుతో మోసం చేసిందని చెప్పారు. ఎన్నికల్లో హామీ మేరకు యువతకు ఉద్యోగ కల్పనకు పెట్టుబడుల లక్ష్యంగా పెట్టుకుని ఆరు లక్షల కోట్లకు ఎంఒ యూలు కుదుర్చి లక్షలాది ఉద్యోగాలు అతి త్వరలో యువతకు కల్పిస్తున్నారని అన్నారు. మేనిఫెస్టోలో పెట్టిన సూపర్ సిక్స్ హామీ పథకాల అమలకు కృతనిశ్చయంతో ఉండి బడ్జెట్ కేటాయింపులు జరిగాయని హర్షం వ్యక్తం చేస్తూ, ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఘనత కూటమి ప్రభుత్వానికే చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని తెలిపారు.

భారతీయ జ్ఞాన పరంపర ఆధునిక సమాజ పురోగతికి అత్యావశ్యం

విశాలాంధ్ర -తిరుపతి: ఎస్వీయూ మాలవ్య మిషన్ టీచర్ ట్రైనింగ్ సెంటర్ (ఎమ్ ఎమ్ టి టి సి) నందు యుజిసి సహకారంతో భారతీయ జ్ఞాన పరంపర అంశంపై వారం రోజులు పాటు శిక్షణ కార్యక్రమంలో భాగంగా ముగింపు సభ విభాగ డైరెక్టర్ ఆచార్య ఆర్ వి విజయలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళా వర్సిటీ ఉపకులపతి ఆచార్య ఉమ, సంస్కృత విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జీఎస్ఆర్ కృష్ణమూర్తి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగిస్తూ మన ప్రాచీన అంశాలైన ఆయుర్వేద, నీటి సంరక్షణ, పంటల సాగు, గురుకుల విద్య, సాంకేతిక స్థితి, ప్రాచీన విజ్ఞానం మొదలగున్నవి ఆధునిక సమాజానికి అనుసంధానించి అభివృద్ధి బాటలో తీసుకెళ్లేందుకు అధ్యాపకులకు ఈ శిక్షణ కార్యక్రమం చాలా ముఖ్యమైనది అన్నారు. మరో అతిథి యుజిసి - జాయింట్ సెక్రటరీ డా. అనోల్ ఆంద్రే ప్రసంగిస్తూ ప్రాచీన భారత జ్ఞాన పరంపర పరిరక్షణ ఆధునిక సమాజంలో అనుసంధానించుటకు కేంద్ర ప్రభుత్వం యుజిసి ద్వారా ఈ శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.ఈ మిషన్ ద్వారా దేశవ్యాప్తంగా లక్ష మంది అధ్యాపకులకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో 100మంది అధ్యాపకులు శిక్షణ తీసుకున్నారు.

నాటు సారా నిర్మూలనకు సహకరించండి



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: నాటు సారా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎక్సైజ్ శాఖ అధికారులు కోరారు. శ్రీకాళహస్తి మండలం మేలచ్చూరులో శనివారం నవోదయం 2.0 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాటు సేవించడం వలన జరిగే అనర్థాలను గురించి వివరించారు. నాటు సారా తయారీ చట్టరీత్యా నేరమన్నారు. ఈ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఎక్సైజ్‌శాఖ సూపరింటెండెంటు డి.వాసుదేవ చౌదరి, శ్రీకాళహస్తి ఎక్సైజ్ సిఐ లావణ్య, ఆ శాఖ సిబ్బందితో పాటు పలువురు పాల్గొన్నారు.

సొంత వాహనాలను టాక్సీలుగా వాడితే కఠిన చర్యలు

- జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళి మోహన్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : తిరుపతి రవాణా శాఖ అధికారి కార్యాలయంలో టాక్సీక్యాబ్ వాహన డ్రైవర్లు, యజమానులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. గత 14 రోజులుగా ఉబర్ సంస్థ కింద ఉన్న టాక్సీ క్యాబ్ డ్రైవర్లు వారు ఎదుర్కొన్న సమస్యల్ని రవాణా శాఖ అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది. వాహన మునకు తగినంత కిరాయి రావడంలేదని, ముఖ్యంగా తిరుపతి విమానాశ్రయంలో పార్కింగ్ వసతి కల్పించడం లేదని తెలియచేశారు. ఒక్కోసారి ఉబర్‌లో రవాణా వాహనం బుకింగ్ చేసుకున్నప్పటికీ స్వంత వాహనాలు కూడా ప్రయాణ నిమిత్తం ఉపయోగిస్తున్నారని తెలియచే శారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీ మోహన్ మాట్లాడుతూ సొంత వాహనాలు టాక్సీగా వినియోగించే వాహదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని అటువంటి వాహనాలను స్వాధీన పరచుకొనడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా మోటార్ వాహనాల తనిఖీ అధికారి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గతంలో అటువంటి వాహనాలపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలియజేశారు. ముఖ్యంగా తమిళనాడు సరిహద్దుల్లో చెక్ పోస్ట్ లేని కారణంగా ఆ రాష్ట్రం నుండి పను చెల్లించకుండా వచ్చే వాహనాల సంఖ్య నానాటికి పెరుగుతోందని వాటిని నియంత్రించడానికి నిత్యం తనిఖీలు చేపడుతున్నామని మోటర్ వాహనాల అధికారి శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మోటో రోహణలో తనిఖీ అధికారి అతికానాజ్, పరిపాలనాధికారి విజయ ప్రశాంతి, ఉబర్ వాహన యాజమాన్య కమిటీ సభ్యులు రమేష్ రెడ్డి , కరుణాకర్ రెడ్డి, మురళి, ఎల్లయ్య, మధుసూదన్ పాల్గొన్నారు.

శ్రీసిటీలో షార్ "స్పేస్ ఆన్ వీల్స్" ఎగ్జిబిషన్

- రాకెట్లు, ఉపగ్రహాల నమూనాల ప్రదర్శన

విశాలాంధ్ర- సత్యవేడు:జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని,ఇస్రోకు సంబంధిం చిన సమాచారం అందించడంతో పాటు అంతరిక్ష సాంకేతికతపై విద్యార్థుల ఉత్సుకతను పెంచేందుకు శ్రీసిటీ మరియు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్‌సెంటం్(ఎస్‌డిఎస్‌సి) షార్ ఆధ్వర్యంలోశ్రీసిటీలో"స్పేస్‌ఆన్ వీల్స్"మొబైల్ ప్రదర్శననుఏర్పాటు చేశారు.శుక్ర,శనివారాలలోప్రదర్శనలో స్థానిక ట్రిబుల్ ఐటీ, క్రియా విశ్వవిద్యాలయం, అకార్డ్‌స్కూల్, చిన్మయవిద్యాలయవిద్యార్థులు ఉత్సాహంగాపాల్గొన్నారు.ఈ ప్రదర్శనలో భారతదేశపు మొట్టమొదటి ఉపగ్రహ ప్రయోగ వాహనం నుండితాజా పురోగతి వరకు వివిధ ప్రయోగాలు,లాంచ్ ప్యాడ్‌లు,చంద్రయాన్-1, మంగళయాన్, రిమోట్ సెన్సింగ్ అప్లికేష న్‌లు, ఇండియన్ రీజనల్ సెన్సింగ్ అప్లికేషన్‌లు,శాటిలైట్ కమ్యూనికేషన్ టెక్నాలజీలకు సంబందించిన ఆకర్షణీయ నమూనాలను ప్రదర్శించారు. ఈనమూనాలనువీక్షించి, వాటి వివరాలనుతెలుసుకోవడం ద్వారా విద్యార్థులు మంచి అనుభూతిని, విజ్ఞానాన్ని పొందారు .సంక్లిష్టమైన అంతరిక్ష సాంకేతికతను వివరించడంతోపాటు సైన్స్, సాంకేతికతపట్ల ఆసక్తినిపెంచే రీతిలోవిద్యార్థులకు ఈ అవకాశాన్ని కల్పించిన షార్ డైరెక్టర్ రాజరాజన్ కు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.షార్ అధికారి కిరణ్ నేతృత్వంలోని ఒక బృందం, ఇస్రో కు సంబందించినవివిధ ప్రయోగాలను ప్రదర్శనల ద్వారా విద్యార్థులకు వివరించారు.అంతరిక్ష సాంకేతికతలో పరిశోధనలు, కెరీర్ అవకాశాల పట్ల యువకులను ప్రేరేపించడం ఈ కార్యక్రమం లక్ష్యంగా వారు తెలిపారు.

ముఖ్యమంత్రిచే ఆటో అందజేత

విశాలాంధ్ర -వెదురుకుప్పం: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జీడి నెల్లూరు పర్యటన లో భాగంగా వెదురుకుప్పం మండలంలోని యనమల మంద హరిజనవాడ కి చెందిన సోగ్గాడు అనే లబ్ధిదారునికి ఆటో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.లబ్దిదారునికి కుటుంబ సభ్యులు,స్థానిక నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి భీమినేని చిట్టిబాబు నాయుడు పాల్గొన్నారు.

అపోలోలో బ్రెయిన్ స్ట్రోక్‌కు అత్యాధునిక వైద్య సేవలు

- ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీనివాసన్ పరమశివం

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి అపోలో హాస్పిటల్ లో బ్రెయిన్ స్ట్రోక్ కు అత్యాధునిక పద్ధతిలో వైద్య సేవలు అందిస్తున్నట్లు ప్రముఖ న్యూరో సర్జన్ చెన్నై అపోలో హాస్పిటల్ వైద్యులు డాక్టర్ శ్రీనివాసన్ పరమశివం తెలిపారు.శనివారం స్థానిక లక్ష్మీపురం సర్కిల్ సమీపంలో ఉన్న అపోలో ఆసుపత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంతో ప్రమాదకరమైన బ్రెయిన్ స్ట్రోక్ కు చెన్నై గ్రీమ్స్ రోడ్ లోని అపోలో ఆసుపత్రిలో నూతన టెక్నాలజీతో శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గుండె పాడైనప్పుడు గుండెకు ఎలా యాంజియో చేస్తామో,అదేవిధంగా బ్రెయిన్ డెడ్ అయి మెదడులో రక్తం క్లాట్ అయినప్పుడు బ్రెయిన్ కు యాంజియో చేసి క్లాత్ తొలగించవచ్చన్నారు. ప్రమాదం జరిగిన 2 నుంచి 24 గంటల లోపలలో రోగి అపోలో ఆసుపత్రికి రాగలిగితే అధునాతన శస్త్ర చికిత్స ద్వారా 80 శాతం బ్రెయిన్ స్ట్రోక్ ను అరికట్టవచ్చని తెలియజేశారు. అపోలో హాస్పిటల్ లోని నూతన టెక్నాలజీ వలన స్ట్రోక్ ఎక్కడ వచ్చిందో కరెక్ట్ ప్లేస్ ను గుర్తించి శస్త్ర చికిత్స చేయడం వలన రోగి బతికే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు.అంతేకాక నూతన టెక్నాలజీతో ఎటువంటి కోత,కుట్లు లేకుండా చికిత్స నిర్వహించడమే కాక,శస్త్ర చికిత్స చేసిన అతి తక్కువ సమయంలోనే రోగి తన పని తాను చేసుకోగలరని వారు తెలిపారు.కావున ప్రజలు తల పగలగొట్టి ఆపరేషన్లు చేస్తారు అన్న అపోహలు మాని,సరైన సమయంలో అపోలో ఆసుపత్రికి వస్తే చిన్న హోల్ ద్వారా శస్త్ర చికిత్స చేయడం జరుగుతుందని తెలిపారు.అనంతరం న్యూరో ఫిజీషియన్ డాక్టర్ కార్తికేయన్ న్యూరో సర్జరీ గురించి వివరిస్తూ న్యూరోసర్జరీ అనేది మెదడు, వెన్నుపాము,వెన్నెముక పరిధీయ నరాలను ప్రభావితం చేసే అనేక రకాల రుగ్మతల శస్త్రచికిత్స నిర్వహణతో కూడిన శస్త్రచికిత్స ప్రత్యేకత అని తెలిపారు.ఎన్నో రకాలైన సాధారణ రుగ్మతలు మెదడు,వెన్నెముక కణితి, అనూరిజం, ఏవీఎం, మెదడు,వెన్నెముక వాస్కులర్ వైకల్యం, తల,మెడ,వెన్నె ముకకు గాయం, మెదడు ద్రవ సేకరణలు,మెదడు ద్రవం లీక్,మెదడులో చుట్టూ రక్తం సేకరణ,వెన్నెముక క్షీణత రుగ్మతలు,న్యూరోసర్జికల్ చికిత్స యొక్క కొత్త డొమైన్లలో పార్కిన్సోని శస్త్రచికిత్స,మూర్ఛ వ్యాధికి శస్త్రచికిత్స,మెదడు వాస్కులర్ మొదలగు ఆధునిక చికిత్సలకు అపోలో ఆసుపత్రిలో ఎంపిక కాబడిన ప్రముఖ వైద్యులచే వైద్య సేవలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.అందులో భాగంగానే ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు అందిస్తూ అపోలో హాస్పిటల్ అందరికీ అందుబాటులో ఉందన్నారు.ఈ సందర్భంగా శస్త్ర చికిత్స విజయవంతంగా చేసుకున్న తన భార్య గురించి నెల్లూరు జిల్లా,ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన శ్రీనివాస్ మాట్లాడుతూ పనిచేస్తూ సడన్ గా నా భార్య స్పృహ తప్పిపోవడంతో దగ్గర్లోని ప్రాథమిక ఆసుపత్రికి తీసుకెళ్తే హైబీపీ వలన కోమాలోకి వెళ్లిదని,త్వరగా కార్పోరేట్ ఆసుపత్రికి తీసుకెళ్లాల్సిందిగా సూచించడం జరిగిందన్నారు. వెంటనే నెల్లూరు కార్పొరేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా వాళ్ళు స్కానింగ్ చేసి తలలో బ్లీడై బబుల్స్ లా ఏర్పడి బ్లాస్ట్ అయిందని తెలిపారు.చికిత్స చేసినప్పటికీ గ్యారెంటీ ఇవ్వలేదని చెప్పడంతో వెంటిలేటర్ అంబులెన్స్ పై హుటాహుటిన చెన్నై గ్రీమ్స్ రోడ్ లోని అపోలో ఆసుపత్రికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.నా భార్య బతుకుతుంది అన్న ఆశ లేని స్థితిలో డాక్టర్ శ్రీనివాసన్ వైద్య బృందం ప్రాణ బిక్ష పెట్టారని ఆనందం వ్యక్తం చేస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఇప్పుడు తన భార్య ఎటువంటి ఇబ్బంది లేకుండా ఇంట్లోనూ,పొలంలోనూ అన్ని పనులు చేసుకుంటున్నదని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అపోలో హాస్పిటల్ వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం సమావేశానికి గంగాధర్ నెల్లూరుకు టిడిపి నాయకులు

విశాలాంధ్ర - కార్వేటినగరం : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గంగాధర్ నెల్లూరులో జరిగే సమావేశానికి కార్వేటి నగరం మండలం నుంచి టిడిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనడం విశేషం. జీడి నెల్లూరు నియోజక వర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పడంతో ఆనందాన్ని సంతోషాన్ని వ్యక్తపరిచారు. జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నగలపాటి నాగేశ్వర రాజు సీఎం చంద్రబాబు నాయుడుకి మామిడి బిందు సేద్యం గురించి వివరించారు. టిడిపి పార్టీకి కష్టపడిపని చేసే వారికి టిడిపి పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. టిడిపి పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ్ యాదవ్, కార్యదర్శి రాజేందర్ రెడ్డి, బిసి సంఘ అధ్యక్షుడు రవి యాదవ్, తెలుగు యువత కార్యదర్శి బీగాల రమేష్, డి ఎల్ డి ఏ మాజీ చైర్మన్ తిరుమల నాథ్, నాయకులు దాసరి గణేష్ రవి రాజు, చంద్రమౌళి రెడ్డి, శ్రీనివాసులు యాదవ్, కుప్పారెడ్డి, నరేష్, చంద్రయ్య యాదవ్, గోపాల్ శెట్టి, సోమశేఖర్ యాదవ్, ధనంజయరాజు, ఎం మోహన్, సోమశేఖర్, శ్రీనివాసులు నాయుడు చంగల్ రాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్ సీసీ విద్యార్థులకు డ్రమ్ములు వితరణ

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీసెస్ వారు శనివారం శ్రీకాళహస్తి పట్టణంలోని ఆర్పీబీఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్ సీసీ విద్యార్థులకు డ్రమ్ములు వితరణ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి ఈ డ్రమ్ములు స్వీకరించారు. యంగ్ ఎంప్లాయిస్ సర్వీసెస్ వారికి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోశాధికారి నారాయణ, ఎన్ సీసీ మాస్టర్ వెంకటముని, సంస్థ కార్యవర్గ సభ్యులు అభిలాష్, ముఖేష్, చంద్రకాంత్, ప్రదీప్ కుమార్, ఉపాధ్యాయులు వెంకటముని, శ్రీనివాసులు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఇంటర్మీడియట్ పరీక్షలు

విశాలాంధ్ర - గుడిపాల : మండలం లోని బొమ్మాసముద్రం లో కే యం ఆర్ జూనియర్ కళాశాల నందు శనివారం మొదలైన మొదటి సంవత్సరం పరిక్షలు. ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు అందరు వారి వారి హాల్ టికెట్లతో అరగంట ముందు పరీక్షా కేంద్రానికి చేరుకున్నారు. విద్యార్థులను పకడ్బందీగా చిట్టీలు, సెల్ఫోన్ సహా ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను తనికీ చేసి పరీక్షా కేంద్రానికి అనుమతించారు. పరీక్ష కేంద్రాల పర్యవేక్షణకు సంబంధించి చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్ట్‌మెంటల్ అధికారులకు ఇప్పటికే బాధ్యతలు కేటాయించారు. విద్యార్థులను ఉదయం 8.45 గంటలకే పరీక్ష హాల్‌లోకి అనుమతించారు. 9 గంటలకు ప్రశ్నపత్నం ఇచ్చారు. మరోవైపు పరీక్షా కేంద్రంలో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచారు, తాగు నీటి సదుపాయం ఏర్పాట్లు చేశారు.

గ్రంధాలయాన్ని ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర- తిరుపతి : రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వర రావు స్థానిక అన్నమయ్య సర్కిల్ లోని గ్రేడ్ - 1 గ్రంధాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రంధాలయంలో చదువుకుంటున్న పాఠకులని అడిగి గ్రంధాలయంలోని సిబ్బంది సేవలను మరియు మౌళిక వసతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భముగా పాఠకులని పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వర రావు ని చదువుకునేందుకు ప్రత్యేక స్టడీ హాల్ మరియు ఉచితముగా ఇంటర్నెట్ వైఫై ఏర్పాటు చేయాలని, పోటీ పరీక్షలకు సంబంధించిన కొత్త పుస్తకాలు అందుబాటులో వుంచాలని కోరారు. దీనికి వారు త్వరలో తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మరియు గ్రంధలయ నిర్వహణ మరియు సిబ్బంది సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది జె. శివ ప్రసాద్, పి. జయమ్మ, పి. గోవిందరాజులు పాఠకులు పాల్గొన్నారు.

సత్యవేడులో ప్రశాంతంగా ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర -సత్యవేడు: సత్యవేడుప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి.ఇందులో భాగంగా తొలి రోజు తెలుగు,తమిళం,సంస్కృతం పరీక్షలను విద్యార్థులు వ్రాయడం జరిగింది.పరీక్షలకు 278 మంది విద్యార్థులు హాజరు కావాల్సిందిగా 6 మంది గైర్హాజరు అయినట్టు పరీక్షల డిపార్ట్మెంట్ అధికారి జాకీర్ హుస్సేన్ పేర్కొన్నారు.అలాగే ఒకేషనల్ పరీక్షలు సంబంధించి 23 మంది గాను నలుగురు గైరాజరయ్యారు.10 గదులలో విద్యార్థులు పరీక్షలను రాశారు.ప్రతి గదిలోను సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో ఇంటర్ పరీక్షలు పగడ్బందీగా కొనసాగుతుంది.కాగా తొలి రోజు ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు రఘుపతి,అపరంజి బృందం పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పరీక్ష తీరుతేన్నులను ఫ్లయింగ్ స్క్వాడ్ అడిగి తెలుసుకుంది.ఉదయం 9 గంటల ప్రారంభమైన పరీక్షలు 12 గంటలకు కొనసాగింది.విద్యార్థులకు అవసరమైన తాగునీరు,వైద్యం ఏర్పాటు చేశారు.పరీక్షా కేంద్రాల్లో ఎటువంటి మాస్ కాఫింగు తావు లేకుండా, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ రామస్వామి ఆధ్వర్యంలోని పోలీసు బృందం పటిష్టమైన బందోబస్తు కొనసాగింది.

నీటి గుంటలో పడి లారీ డ్రైవర్ మృతి

విశాలాంధ్ర - తడ : మండల పరిధిలోని మాంబట్టు సెజ్ లోని టాటా పరిశ్రమ సమీపంలో నీటి గుంటలో పడి లారీ డ్రైవర్ మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. తడ ఎస్సై కొండప నాయుడు సమాచారం మేరకు నాగాలాండ్ కు చెందిన లారీ డ్రైవర్ దిలీప్ కుమార్ యాదవ్ 32 నాగాలాండ్ నుండి లారీని మాంభట్టు సెజ్ లోని టాటా పరిశ్రమకు లోడింగ్ చేసుకునేందుకు రాగా పరిశ్రమ ఎదురుగా వున్న నీటిగుంటలో దిగగా ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడనీ ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై పేర్కొన్నారు.

సీఎం చంద్రబాబును కలిసిన పుంగనూరు అంజుమన్ కమిటీ

విశాలాంధ్ర-పుంగనూరు: మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి చొరవతో చిత్తూరు జిల్లా పర్యటనకు వచ్చిన సీఎం నారా చంద్రబాబు నాయుడు ను పట్టణ అంజుమన్ కమిటీ శనివారం రోజున కలిసి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ బోర్డ్ సవర్ణ బిల్లు వెనక్కి వచ్చే విధంగా కూటం ప్రభుత్వం సహకరించాలని అంజుమన్ కమిటీ వారు సీఎం నారా చంద్రబాబునాయుడును కోరారు అంతేగాక పుంగనూరు పట్టణంలో ఉర్దూ కళాశాల ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని కోరారు ఈ వక్ బోర్డు సవర్ణ బిల్లుతో మా ప్రభుత్వానికి మైనార్టీల నుండి వ్యతిరేకత వస్తుందన్నారు కాబట్టి మైనార్టీల మనోభావాలను కాపాడే దిశగా మా ప్రభుత్వ నిర్ణయం ఉంటుందని ముస్లిం సోదరులకు సీఎం హామీ ఇచ్చారన్నారు అంతేగాక రాబోయే రోజుల్లో ముస్లిం సంక్షేమ అభివృద్ధి కొరకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అందులో భాగంగా రంజాన్ తోఫా ఇవ్వడంతో పాటు మైనార్టీలకు సబ్సిడీ రుణాలు ఇమాములకు మోజోములకు జీతభత్యాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలియజేశారు అన్నారు ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటీ సెక్రటరీ ఇబ్రహీం ఇస్మాయిల్ జాఫర్ ఉల్మాయి రామ్ టీడీపి మైనార్టీ నాయకుడు షామీర్ సల్మాన్ అంజద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీధర్ ఎలా ఉన్నావ్.. సీఎం చంద్రబాబు

విశాలాంధ్ర-తిరుపతి: శ్రీధర్ ఎలా ఉన్నావ్ అంటూ రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు శని వారం రేణిగుంట విమానాశ్రయా నికి రాక సందర్భంగా ఆయనకు ఘనంగా స్వాగతం పలికేందుకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిరునవ్వుతో పలకరిస్తూ ఎలా ఉన్నావ్ అంటూ సమస్యలేమన్నా ఉన్నాయా అని అడిగి తెలుసుకోవడం జరిగింది. గుర్తుంది తగిన సమయంలో గుర్తింపు వస్తుంది. డోంట్ వర్రీ అంటూ భరోసా కల్పించడం జరిగింది. దీంతో శ్రీధర్ వర్మ మీ ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని కోరారు.

ఆర్టీసీకి మహాశివరాత్రి ఆదాయం రూ.55.45 లక్షలు

విశాలాంధ్ర-తొట్టంబేడు: శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆర్టీసీకి మూడు రోజుల్లో రూ.55.45లక్షలు ఆదాయం వచ్చినట్లు శ్రీకాళహస్తి డిపో మేనేజరు టి.మునిచంద్రయ్య తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఏడాది మహాశివరాత్రి, రథోత్సవం, కళ్యాణోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి డిపోకు చెందిన ఆర్టీసీ 1.24లక్షల కిలోమీటర్లు దూరం నడిపామన్నారు. గత ఏడాది మహాశివరాత్రి సందర్భంగా 1.04లక్షల కిలోమీటర్లు దూరం నడిపి... రూ.50.37లక్షల ఆదాయం సంపాదించినట్లు మేనేజరు మునిచంద్రయ్య ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత ఏడాది కంటే ఈ ఏడాది 20,320 కిలోమీటర్లు ఎక్కువగా నడిపి రూ.5.08 లక్షలు ఆదాయాన్ని అదనంగా సంపాదించా మన్నారు. ఇందుకు సహకరించిన శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపో సిబ్బందికి మునిచంద్రయ్య కృతజ్ఞతలు తెలియచేశారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-తొట్టంబేడు: ప్రభుత్వ పథకాలను ప్రజ లు సద్వినియోగం చేసు కోవాలని తొట్టంబేడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాలి మురళినాయుడు కోరుకున్నారు. తొట్టంబేడు మండలం ఇలగనూరులో శనివారం ఆయన సచివాలయ ఉద్యోగులతో కలిసి సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాలి మురళినాయుడు మాట్లాడుతూ... జగన్ విధానాలతో రాష్ట్రం అప్పుల ఊబిలోకి వెళ్లిందన్నారు. అయినా సాధారణ ఎన్నికల సందర్భంగా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు సామాజిక భద్రత పింఛను రూ.4వేలకు పెంచి ప్రతి నెలా ఒకటవ తేదీనే లబ్ధిదారులకు ఇంటి వద్దకు చేర్చుతున్నారన్నారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలు కూడా త్వరలోనే అమల్లోకి తెస్తారన్నారు. ఇందుకు అవసరమైన బడ్జెట్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని గాలి మురళినాయుడు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు జలజ, రాజేంద్ర, టీడీపీ నేతలు కస్తూరయ్య, తిరుమలబాబు, వెంకటాద్రి, గురమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్లు పెంచిన ఘనత చంద్ర బాబు దే

విశాలాంధ్ర-గూడూరు: పెన్షన్లు పెంచిన ఘనత చంద్ర బాబు కె సాధ్యమని తిరుపతి పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి పేర్కొన్నారు. శనివారం గూడూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మట్టం శ్రావణి రెడ్డి మాట్లాడుతూ పెన్షన్లు పెంచిన ఘనత చంద్రబాబుకి దక్కుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఒక్కొక్కటిగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ ప్రజల మన్ననలను సీఎం చంద్రబాబు నాయుడు పొందుతున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా ఆరోగ్యం బాగాలేక బాధపడుతున్న లబ్ధిదారునికి రెండు నెలల పెన్షన్లు ఒకేసారి అందజేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో ఇలాంటి పరిస్థితి ఉండేది కాదని ఏ ద్దేవా చేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథం లో సిఎం చంద్ర బాబు నాయుడు నడిపిస్తున్నాడని పేర్కొన్నారు. బడ్జెట్ లో కూడా సూపర్ సిక్స్ పథకాలకు నిధులు కేటాయించడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు యరమావు హేమ కుమార్ రెడ్డి,మాజీ చేనేత సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాసులు, ఇందుకూరు.శ్రీకాంత్ రెడ్డి, అశోక్, కృష్ణమూర్తి రాఘయ్య, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: గిరిజన ప్రాంతాల ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తహశీల్దార్ సుబ్రహ్మణ్యం అన్నారు. మండలంలోని పెద్ద పాలివేడు పంచాయతీ పరిధి లోని మూలబొంద గిరిజన కాలనీలో శనివారం పౌర హక్కుల దినం రెవెన్యూ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో త్రివిక్రమ్ రావు పాల్గొన్నారు ఎంపీడీవో త్రివిక్రమరావు పంచాయతీ పరిధిలోని గిరిజన సమస్యలు అధికారులు దృష్టికి తీసుకురావాలని కోరారు. దీనిపై గిరిజనులు పలు సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు, త్రాగునీటిబోరు ఉపయోగం లేదు, ఉమ్మడి కుటుంబం ద్వారా అధిక జనాభాతో ఇబ్బంది పడుతున్నాము, రేషన్ కార్డు లు, ఇంటి స్థలాలు ఇంటి నిర్మాణాలకు గిరిజనులకు అందించాలని కోరారు, కాలనీలో సమస్యలతో నిండు నాదని వెల్లడించారు దీనిపై అధికారులు స్పందిస్తూ త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఖాసింబాబు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మించల నల్లయ్య, వీఆర్ఓ తిరుమలేష్, విలేజ్ సర్వే వంశీకృష్ణ, వీఆర్ఏ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని ఐదు పరీక్ష కేంద్రాల్లో జూనియర్ ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థిని, విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్ష హాల్లో కి పంపించారు రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుండి ప్రారంభమైన జూనియర్ ఇంటర్ పరీక్షలు, గూడూరు పట్టణంలో ఐదు కేంద్రాల్లో జరుగుతున్నాయి. మొత్తం 1221 మంది కి గాను 1182 మంది హాజరు అయ్యినారు. 39 మంది గైహాజరు అయినారు. గూడూరు డి.ఎస్.పి గీత కుమారి ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.

ఇంటర్ పరీక్షల విధి నిర్వహణలో ఆగిన ప్రిన్సిపాల్ గుండె

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పబ్లిక్ విధి నిర్వహణలో తలమునకలైన కళాశాల ప్రిన్సిపాల్ జగన్మోహన్ ఆచారి (55) గుండె ఎవరు ఊహించిన రీతిలో శుక్రవారం రాత్రి ఆగిపోయింది. ఇంటర్ పరీక్షలు శనివారం ప్రారంభమైన నేపథ్యంలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ కళాశాల ప్రిన్సిపాల్ జగన్మోహన్ ఆచారి శుక్రవారం పూర్తి చేయడం జరిగింది. ఈ క్రమంలో సమయం మించి పోవడంతో అదే రోజు రాత్రి భోజనాంతరం ప్రిన్సిపాల్ కళాశాలలోని ఇతర అధ్యాపకులతో కలిసి కునుకు వహించారు.అయితే అర్ధరాత్రి సమయంలో గుండె నొప్పి వచ్చింది.తోటి అధ్యాపకులు గమనించి వెంటనే ప్రిన్సిపాల్ జగన్మోహన్ ఆచారిని ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. తదనంతరం ప్రిన్సిపాల్ మూర్తి చెందిన సమాచారాన్ని ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు తెలియజేయడం జరిగింది. శనివారం తెల్లవారుజామున ప్రిన్సిపాల్ మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు.కాగా మృతి చెందిన ప్రిన్సిపాల్ జగన్మోహన్ ఆచారికి ఒక కొడుకు కుమార్తె ఉన్నారు. ప్రిన్సిపాల్ స్వస్థలం కడప జిల్లా పొద్దుటూరు పట్టణమని బంధువులు చెప్పారు. అయితే కుటుంబ సభ్యులు ప్రస్తుతం హైదరాబాదులో ఉంటున్నట్టు సమాచారం. పుంగనూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్గా పని చేస్తూ బదిలీపై 2023 సెప్టెంబర్ 5వ తేదీన సత్యవేడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా జగన్మోహన్ ఆచారి బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో కళాశాలలో విద్యార్థుల విద్యాసామర్థ్యాలను పెంచడానికి అనేక చర్యలు చేపట్టారు. అధ్యాపకులతో ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తీర్ణత శాతాన్ని కూడా పెంచడానికి ప్రిన్సిపాల్ విశేషంగా కృషి చేశారు.అనుకోకుండా గుండెపోటుకు గురై ప్రిన్సిపాల్ జగన్మోహన్ ఆచార్య మృతి చెందడం పట్ల కళాశాల అధ్యాపక బృందం తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కురుగొండ్ల

విశాలాంధ్ర-వెంకటగిరి: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ శనివారం పట్టణంలోని 12వ వార్డు మందరిల్లు, 17వ వార్డ్ కలివేలమ్మ గుడి వీధి, 5వ వార్డ్ కాలేజీమిట్ట నందు ఉదయం 7.00 గంటలకే పింఛను లబ్ధిదారులకు స్వయంగా తానే వెళ్లి పెన్షన్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి పట్టణ అధ్యక్షులు, రాష్ట్ర, తిరుపతి పార్లమెంట్, పట్టణ కమిటీ సభ్యులు, 5వ వార్డు కౌన్సిలర్, పట్టణ జనసేన అధ్యక్షులు, స్థానిక వార్డుల నాయకులు, తెలుగుదేశం-జనసేన -బీజేపీ నాయకులు,కార్యకర్తలు, స్థానిక నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.

మురుగు కాలువ నిర్మాణం పనులు ప్రారంభం

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని నీర్పాకోట గ్రామపంచాయతీ పరిధిలో ప్రజల అవసరాలు దృష్ట్యా అభివృద్ధిలో భాగంగా డ్రైనేజ్ కాలువ నిర్మాణ పనులు శనివారం పూజా పురస్కారాలతో పంచాయతీ సర్పంచ్ ఆరణి విద్యానాథ్ రెడ్డి ప్రారంభించారు. జడ్పీటిసి ఆరణి ప్రతిమారెడ్డి జడ్పీ నిధులతో సుమారు 5 లక్షలు రూపాయలు వ్యయం తో డ్రైనేజ్ కాలువ నిర్మాణం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆరణి విద్యానాథరెడ్డి మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో జనాభా పెరుగుదల అధికం కావడంతో ప్రజా ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని జడ్పీ నిధులతో గతంలో సుమారు 15 లక్ష రూపాయలతో పనులు చేయడం జరిగిందన్నారు. ఇంటి నివాసాల మురుగునీరు కాలువలోకి వెళ్లే విధంగా కాలువ నిర్మాణం పనులు చేపడుతున్నామన్నారు.

చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు మండల విస్తరణాధికారి దేవిక మండలంలోని ప్రజలందరూ చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని పుత్తూరు మండల విస్తరణాధికారి దేవిక పేర్కొన్నారు. పుత్తూరు రూరల్ మండలం తడుకు గ్రామ పంచాయతీ లోని వేణుగోపాలపురంలో గ్రామ సర్పంచ్ వెంకటేష్ అలియాస్ బొబ్బిలి ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర -స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా తడిచెత్త-పొడిచెత్త లను సేకరించే కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.అలాగే 14 పంచాయతీలలో తడిచెత్త-పొడిచెత్త వేరుచేయడం పైన, వర్మీకంపోస్ట్ తయారుచేయడం పైన పంచాయతీ కార్యదర్శులు, డీఆర్పీ కిషోర్ అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల పై అవగాహన

విశాలాంధ్ర-గూడూరు: మండల పరిధిలోని విందూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలు బేటి బచావో- బేటి పడావో కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బాలికలను రక్షించడం అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పివి మల్లికార్జున రావు, పద్మ, సుజాత, మీరమ్మ, లక్ష్మీ కోటేశ్వరి,తదితరులు పాల్గొన్నారు.

గృహ విద్యుత్ అదనపు లోడు క్రమబద్ధీకరణకు రాయితీ

ఏపిఎస్ పిడిసిఎల్ సిఎండి కె. సంతోష రావు

విశాలాంధ్ర-తిరుపతి రూరల్ : ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఏపీఎస్పీ డిసిఎల్) పరిధిలో గృహ విద్యుత్ అదనపు లోడు క్రమబద్ధీకరణకు 50 రాయితీ కల్పిస్తున్నామని ఏపిఎస్పిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ నియంత్రణా మండలి (ఏపీఈఆర్సీ) ఆదేశాలకు అనుగు ణంగా వినియోగదారులు తాము వినియోగిస్తున్న అదనపు విద్యుత్ లోడు క్రమబద్ధీకరణకు ఈ యేడాది మార్చి 1వతేదీ నుంచి జూన్ 30వతేదీలోగా స్వచ్ఛందంగా దరఖాస్తు చేసుకున్నట్లయితే, ఆ అదనపు లోడు క్రమబద్ధీకరణకు వినియోగదారులు చెల్లించాల్సిన మొత్తంలో 50 శాతం వరకు రాయితీ కల్పిస్తున్నట్లు తెలియజేశారు.ఈ రాయితీ సౌకర్యాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆ ప్రకటనలో తెలిపారు.

విద్యార్థి దశ నుంచే సమాజ సేవ అలవరచుకోండి

-డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు

విశాలాంధ్ర-తొట్టంబేడు: బాలలు విద్యార్థి దశ నుంచే సేవా గుణం అలవరచు కోవాలని ప్రముఖ సంఘ సేవకులు, శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు అన్నారు. ఈ నెల 17వ తేదీ నుంచి 10వ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో శనివారం ఆయన తొట్టంబేడు మండల పరిధిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. ఇందులో భాగంగా ఎగువ సాంబయ్యపాలెంలో 32 మంది, బోనుపల్లిలో 12మంది, చిట్టత్తూరులో 15మంది, గుండెలిగుంటలో 26మంది, కాసరంలో 5 మంది, పిల్లమేడులో15 మంది... మొత్తం 105మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా కోటేశ్వరబాబు మాట్లాడుతూ... విద్యార్థి దశలో పదవ తరగతి చాలా కీలకమన్నారు. విద్యార్థి భవిష్యత్తు నిర్ణయించేది ఈ తరగతిలోనే అన్నారు. అందుకు అనుగుణంగా విద్యార్థులు చదవాల్సిన అవసరం ఉందన్నారు. పదవ తరగగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలని ఆయన కోరుకున్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యం ఏర్పాటు చేసుకుని చదవాలన్నారు. ఇక ప్రతి విద్యార్థి బాల్యం నుంచే సామాజిక సేవా గుణం అలవరచుకోవాలన్నారు. అలా చేస్తే ఉత్తమ పౌరులుగా తయారవుతారని ఆయన అభిప్రాయపడ్డారు. తాను కూడా సాధారణ కుటుంబంలో జన్మించానని... అయితే పేదలకు సేవ చేయాలనే ఆశయంతో ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నట్లు డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు చెప్పారు. పదవ తరగతి విద్యార్థులు కొత్త ప్యాడ్, కొత్త పెన్నుతో పబ్లిక్ పరీక్షలు రాస్తే... వారి కళ్లలో ఆనందం చూడాలని తన కోరిక అని కోటేశ్వరబాబు అన్నారు. ఇప్పటికే శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల్లో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశానని... ఇక ఏర్పేడు మండలంలో కూడా పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందచేయనున్నట్లు ఆయన చెప్పారు. ప్రతి విద్యార్థి పరీక్ష సామాగ్రిని వినియోగించుకోవాలని కోటేశ్వరబాబు కోరుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.అరుణ కుమారి, డి. మనోహర్ రెడ్డి, యస్. నారాయణమ్మ, బి. ముని తిరుపాలయ్య, పి. శేషవల్లి, సి. మోహన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షల మేరకే రాష్ట్ర బడ్జెట్!

విశాలాంధ్ర-పుంగనూరు: టిడిపి నాయకులు మధు రాయల్ పార్టీ నాయకులతో కలిసి తన కార్యాలయం నందు శనివారం రోజున మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజల ఆకాంక్షల మేరకు ఉందన్నారు గతంలో ఎన్నడూ లేని విధంగా మూడు లక్షల 22 వేల కోట్ల రూపాయల బడ్జెట్ రూపొందించడం అంటే అంతా సాధ్యమయ్యేది కాదన్నారు కానీ కూటం ప్రభుత్వం సాధ్యం చేసే దిశగా ఈ బడ్జెట్ను ప్రకటించిందన్నారు ఈ బడ్జెట్లో పేద బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి సంక్షేమం తో పాటు రాష్ట్ర అభివృద్ధి దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేశారన్నారు రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల కు న్యాయం చేసే దిశగా కేటాయింపులు చేశారన్నారు దీనివలన రాష్ట్ర పురోగతి అభివృద్ధి చెందడంతో పాటు ప్రజల తలసరి ఆదాయం పెరుగుతుందన్నారు ప్రజలంత ఈ బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు రాబోయే రోజుల్లో సూపర్ సిక్స్ అమ్ములు దిశగా బడ్జెట్ ఉందన్నారు ఎన్నికలామీలన్నిటిని నెరవేర్చడానికి అవకాశం ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మోహన్ నాయుడు నూరుల్లా సయ్యద్ పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి శాస్త్రవేత్తగా ఎదగాలి!

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్ నందు ప్రిన్సిపాల్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నేషనల్ సైన్స్ డే కార్యక్రమానికి మండల ఎంఈఓ చంద్రశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి శాస్త్రవేత్తగా ఎదగాలని కోరడం జరిగింది విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాల సైన్స్ నమూనాలను ఎంఈఓ పరిశీలించడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ ఎంఈఓ చంద్రశేఖర్ రెడ్డిని ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటిబ్రహ్మోత్సవాలు విజయవంతం

ఎమ్మెల్యే బొజ్జలను అభినందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి సారధ్యంలో మునుపెనడులేని విధంగా కనీవినీ ఎరుగని రీతిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన శ్రీకాళహస్తి ముక్కంటి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగిసాయి. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డిని రేణిగుంట విమానాశ్రయం నందు ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడు అభినందించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహ ణలో, స్వామి వారి దర్శన ఏర్పాట్లలో సామాన్య భక్తులకు పెద్ద పీట వేసి ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా వచ్చిన ప్రతి ఒక్క భక్తుడు శ్రీ శివపార్వతులను దర్శించుకునేలా అన్ని వసతులతో కూడిన ఏర్పాట్లు చేయడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకాళహస్తి ఎమ్మెల్యేను అభినందనలు తెలిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నేపథ్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునా యుడు చిత్తూరు జిల్లా పర్యటనలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు శ్రీకాళహస్తి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను శ్రీకాళహస్తి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్ది భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పకడ్బందీగా రూపొందించిన ప్రణాళికల పట్ల ప్రజలు, భక్తులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు సీఎం ఆఫీస్ దృష్టికి వచ్చిందని, ఈ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడంలో సుధీర్ రెడ్డి కృషిని ముఖ్యమంత్రి అభినందించారు. భక్తులకు ఉచిత ప్రసాదం, మహిళలకు సారె, స్థానికులకు ఉచిత దర్శనం వంటి వినూత్న నిర్ణయాలు ఆకట్టుకున్నట్లు తెలిపారు. ఈ శివరాత్రి బ్రహ్మోత్సవాలను రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో విశేషంగా చర్చించే విధంగా చర్యలు చేపట్టినందుకు సీఎం ప్రశంసించారు. అలాగే, రాష్ట్ర మంత్రివర్గ సభ్యులతో పాటు కేంద్ర మంత్రులు, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులను స్వయంగా కలిసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తపనను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా కొనియాడారు. కొన్ని అనివార్య కారణాల వల్ల ముఖ్యమంత్రి స్వయంగా బ్రహ్మోత్సవాలకు హాజరు కాలేకపోయినప్పటికీ, భవిష్యత్తులో తప్పక హాజరవుతానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించి, శ్రీకాళహస్తి మహత్యాన్ని దేశానికి చాటినందుకు సీఎం ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముక్కంటి ఆలయ సేవా కమిటీ సభ్యులు రంగినేని చెంచయ్య నాయుడు ఉన్నారు.

గిరిజన గురుకుల పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-పుంగనూరు: పట్టణంలోని మేలుపట్ల సమీప ంలో ఉన్న గిరిజన గురుకుల పాఠశాలలో చిత్తూరు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యుడు డాక్టర్ బాణావతి మునీంద్ర నాయక్ గిరిజన సభ్యులతో కలిసి శనివారం రోజున ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగింది పాఠశాలలో విద్యా బోధనపై విద్యార్థులతో ఆరాధీ యడం జరిగింది. అంతేగాక విద్యార్థులకు పెట్టి భోజన వంట సామాగ్రిని పరిశీలించడం జరిగింది పాఠశాలలో 113 మంది విద్యార్థులు ఉంటే ఇద్దరు ఉపాధ్యాయులు ఉండడంవల్ల బోధించడానికి ఇబ్బందిగా ఉన్నట్లు గుర్తించామన్నారు పాఠశాలలో పరిశు భ్రత కరువైందని వీటిపై శ్రద్ధ పెట్టాలని సూచించి నట్లున్నారు పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు 22 మంది ఉంటే ఇద్దరు ఉపాధ్యాయులు బోధించడం వల్ల విద్యార్థులుపరీక్షలు ఎలాగ రాస్తారంటూ ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది ఇక్కడున్న సమస్యలు అన్నిటిని క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందని వాటి పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ను కలవడం జరుగుతుందన్నారు పాఠశాల గదుల కొరత వలన విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు అన్నారు వెంటనే సుమారు 5 ఎకరాల్లో గిరిజన గురుకుల పాఠశాల ఏర్పాటుకు ప్రభుత్వం చొరవ చూపాలని కోరుతున్నా మన్నా రు ఈ కార్యక్రమంలో నాగె నాయక్ రామయ్య నాయక్ శ్రీరాములు నాయక్ చిన్న రాయుడు జిటి నారాయణ రామచంద్ర ప్రిన్సిపాల్ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన ఎంపీడీవో

విశాలాంధ్ర-కార్వేటి నగరం: ఎన్టీఆర్ భరోసా పెన్షన్ను కార్వేటినగరం మండలం ఎంపీడీవో చంద్రమౌళి శనివారం ఆర్కే వి బి పేట పంచాయతీ రాజుల కండిగ దళిత వాడలో మంచానికే పరిమితం కావడంతో ఏ. పొందృమ్మ 15 వేల రూపాయలు నగదు ను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ప్రతినెల 1వ తేదీన పెన్షన్ అందించడం పట్ల లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజే శారు. మండలంలోని 22 పంచాయతీల్లో సచివాలయం సిబ్బంది ఆధ్వర్యంలో కంపెనీ చేయడం జరిగిందన్నారు. ఎంపీడీవో వెంట పంచాయ తీ కార్యదర్శి గోపి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మదన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

అమరవీరుల చిత్రపటాలకు నివాళి

విశాలాంధ్ర-పుంగనూరు: పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ బి నర్సింహులు ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ అమరవీరుల చిత్రపటా లకు నివాళు లర్పించడం జరిగింది ముఖ్యంగా వారిలో చిత్తూరు ముద్దుబిడ్డ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు స్వర్గీయ మిద్దింటి వెంకట్ స్వామి 5వ వర్ధంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని నరసింహులు పేర్కొన్నారు అమరవీరుల త్యాగాల ఫలమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ ఆములకు ముందుకు రావడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నాగభూషణం ప్రభాకర్ వెంకటరమణ నరసింహులు తేజ్ కుమార్ సదాశివ ఆనంద శివ శంకర గంగప్ప వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయండి: వెంకటగిరి సీఐ

విశాలాంధ్ర-వెంకటగిరి: శనివారం నుంచి పలు పరీక్షా కేంద్రాలలో ఇంటర్ పరీక్షలను వెంకటగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏవి వెంకటరమణ పరీక్షా కేంద్రాలు పరిశీలించారు అనంతరం పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులతో మాట్లాడుతూ ఆయన ప్రతి ఒక్క విద్యార్థి ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఏ ఉన్నత విద్యలోనైనా మెరుగు చెందాలంటే ఇంటర్మీడియట్ పరీక్షలు అని కాల్ గా ఉన్నాయని అలాంటిది ఈ పరీక్షలను ఒత్తిడి లేకుండా రాయాలని ప్రతి ఒక్క విద్యార్థికి శు భాకాంక్షలు తెలిపి ఒక పిల్లను బహుకరించారు అలాగే విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలపై ఒత్తిడి లేకుండా ర్యాంకుల కోసం మార్కుల కోసం కాకుండా విద్య నేర్చుకుని వాళ్ళ భవిష్యత్తును మార్చుకునేలా అవగాహన కల్పించాలని పిల్లలపై ప్రత్యేకమైన శ్రద్ధ ప్రతి తల్లిదండ్రులు కనబరచాలని సూచించారు.

కల్యాణ వైభోగమే...

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శనివారం వేకువ జామున ఆది దంపతుల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అంతకు మునుపు శుక్రవారం రాత్రి ఆలయంలోని అలంకార మండపంలో శ్రీకాళహస్తీశ్వరుడు, జ్ఞానప్రసూనాంబ అమ్మవారిని స్వర్ణాభరణాలతో అలంకరించారు. ఆలయ పురోహితులు స్వామి, అమ్మవార్లకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. పూజల అనంతరం స్వామి వారిని గజ వాహనం పైనా... అమ్మవారిని సింహ వాహనం పైనా అధిష్టింప చేశారు. మంగళ వాయిద్యాలు, మేళ తాళాలు... కళాకారుల ఆటలు, పాటల మధ్య ఆది దంపతులు పెండ్లి మండపం వద్దకు చేరుకున్నారు. పెండ్లి మండపం వద్దకు మొదట పరమేశ్వరుడు చేరుకున్నాడు. మధ్యలో పార్వతీదేవి అలకబూనారు. చండికేశ్వరుడు మధ్యవర్తిత్వం నిర్వహించి అమ్మవారి అలక తీర్చారు. అందుకు సంతృప్తి చెందిన పార్వతీదేవి పెండ్లి మండపం వద్దకు చేరుకున్నారు. గంగాధరుడు, శివానీ పెళ్లి పీటలపై ఆశీసులయ్యారు. వేదపండితులు కలశ స్థాపన చేశారు. సంకల్పం, యజ్ఞాహుతి పూజలు పూర్తి చేశారు. ఈ పూజల అనంతరం వేదపండితులు మంత్రోచ్చరణలు చేస్తూ ఆది దంపతుల కల్యాణ ఘట్టాన్ని పూర్తి చేశారు. శివపార్వతుల కల్యాణం వీక్షించడానికి పట్టణ వాసులతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన వారు వేలాదిగా తరలి వచ్చారు. కల్యాణం వీక్షించడానికి వచ్చిన భక్తజనంతో నగరివీధి, నెహ్రూవీధి నిండి పోయాయి. కాగా ఆది దంపతుల కల్యాణం సందర్భంగా వివాహం చేసుకున్న వారికి ఆలయం తరపున మంగళ సూత్రాలు, పసుపు, కుంకుమ, గాజులు, దుస్తులు అందజేశారు. పార్వతీదేవికి మాంగల్యధారణ చేసిన ఘడియలోనే ఈ జంటలు కూడా మాంగల్య ధారణ కార్యక్రమం పూర్తి చేశారు. ఆది దంపతుల కల్యాణం సందర్భంగా ఈ ఏడాది 41 జంటలు వివాహం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దంపతులతో పాటు ఆలయ ఈవో బాపిరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగనేని చెంచయ్య నాయుడు, సేవా కమిటీ సభ్యులు ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.రుద్రాక్ష చప్పరాలపై ఆది దంపతుల పురవిహారంశ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శనివారం ఉదయం ఆది దంపతులు రుద్రాక్ష చప్పరాలపై పురవిహారం చేశారు. ఆది దంపతుల కల్యాణం ముగిసిన తరువాత ఉత్సవ మూర్తులను ఆలయానికి తీసుకెళ్లారు. ఉదయం 11గంటల ప్రాంతంలో అలంకార మండపంలో పార్వతీ పరమేశ్వరుల ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను రుద్రాక్ష చప్పరాలపై అధిష్టింప చేసి పురవిహారానికి తీసుకువచ్చారు. రుద్రాక్ష చప్పరాలపై పురవిహారం చేస్తున్న ఆది దంపతులను దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. కర్పూర హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. నేడు కైలాసగిరి ప్రదక్షిణమహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం కైలాసగిరి ప్రదక్షిణ నిర్వహించనున్నారు. శివపార్వతుల కల్యాణానికి విచ్చేసిన సకల దేవతా గణాలకు వీడ్కోలు చెప్పేందుకు స్వామి, అమ్మవార్లు ఈ ప్రదక్షిణకు వెళ్లనున్నారు. కైలాసగిరి ప్రదక్షిణ పురస్కరించుకుని ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. గిరి ప్రదక్షిణ మార్గంలో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకలను విజయవంతం చేయాలని ఆలయ అధికారులు కోరుతున్నారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం లక్ష్యంగా పెద్ద ఎత్తున పెంచిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను అర్హులైన లబ్ధిదారులకు ఉదయాన్నే సచివాలయం సిబ్బంది ద్వారా వారి ఇంటి వద్దనే క్రమం తప్పకుండా పింఛన్లను పంపిణీ చేసి పేద వారికి అండగా నిలుస్తోందని, ప్రభుత్వం పట్ల పలువురు పెన్షన్ లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, జిల్లాలో ఈ మార్చి నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను 2,62,461 మంది ఫించన్ దారులకు సుమారు 112. 06 కోట్ల రూపాయలు పంపిణీ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ చెప్పారు. శనివారం తిరుపతి రూరల్ మండలం వేదాంతపురంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. అలాగే పలువురు లబ్ధిదారులకు పెన్షన్లను కలెక్టర్ పంపిణీ చేశారు. వారు

ఫించన్ లబ్ధిదారులతో ఆప్యాయంగా మాట్లాడి పెన్షన్లను సచివాలయ సిబ్బంది లబ్ధిదారుల ఇంటి వద్దకే వచ్చి పంపిణీ చేస్తున్నారా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ఉదయాన్నే వారి ఇంటి వద్దకే వచ్చి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తున్నారని ఫించన్ తమకు ఎంతగానో ఆసరాగా ఉందని కలెక్టర్ కు తెలిపారు. వేదాంతపురం గ్రామ పంచాయితీ నందు భాగ్యమ్మ కు, సి. నరసమ్మ లకు వృద్ధాప్య పెన్షన్ రూ.4000 వంతున, సి. కులదీప్ విభిన్న ప్రతిభావంతునికి దివ్యాంగుల పెన్షన్ రూ.6000 ను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి అందచేశారు. దేశంలో ఎక్కడా లేనంతగా పెంచిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను పేదలకు మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి అందిస్తున్నారని కలెక్టర్ లబ్ధిదారులకు వివరించారు. ముఖ్యమంత్రి పెంచి ఇచ్చిన పెన్షన్లు వారి జీవనానికి ఆసరాగా ఎంతగానో ఉపయోగపడుతున్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి పలువురు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు పీడీ,డీఆర్డీఏ - వెలుగు ప్రభావతి,జిల్లా గ్రామ వార్డు సచివాలయ అధికారి,డీఎల్డీఓ తిరుపతి నారాయణ రెడ్డి, తిరుపతి రూరల్ ఎంపిడిఓ రామచంద్ర, సచివాలయం సిబ్బంది తదితర అధికారులు పాల్గొన్నారు.

ఈ - పంట తనిఖీ చేసిన కలెక్టర్

- ప్రతి రైతు పంటలను నమోదు చేయించుకోవాలి

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : తిరుపతి జిల్లా, రేణిగుంట మండలం, గాజుల మండ్యం గ్రామ పొలాల్లో ఈ క్రాప్ లో గ్రామ వ్యవసాయ సహాయకులు నమోదు చేసిన పంటలను సూపర్ చెక్ తనిఖీ చేసి రైతులతో మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు తాము సాగు చేస్తున్న పంటలను వ్యవసాయ అధికారుల సహకారంతో పంట నమోదు (ఈ క్రాప్) చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ రేణిగుంట మండలం, గాజులమండ్యం గ్రామ పొలాల్లో ఈ- క్రాప్ లో గ్రామ వ్యవసాయ సహాయకులు నమోదు చేసిన పంటలను సూపర్ చెక్ తనిఖీ చేసారు. ప్రతి ఒక్క రైతు తాము సాగు చేస్తున్న పంటలను వ్యవసాయ అధికారుల సహకారంతో పంట నమోదు (ఈ క్రాప్) చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరిగితే రైతుకు పరిహారం అందించేందుకు తప్పనిసరిగా ఈక్రాప్ నమోదులో రైతులు తమ పేర్లు నమోదు చేయించుకోవాలని కలెక్టర్ రైతులకు అవగాహన కలిగించారు. తమకు ఆర్.యస్.కె అధికారులు ఎప్పటికప్పుడు కలిసి సాగులో సూచనలు అందిస్తున్నారని రైతులు కలెక్టర్ కు తెలిపారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా వరి పండించిన రైతు ధనంజయ రెడ్డి పొలాన్ని సందర్శించి, ఇదే విధంగా గ్రామం లోని మిగిలిన రైతులు కూడా ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు పండించి వినియోగించడం వలన ఆరోగ్య సమస్యలు తగ్గుతాయని సూచించారు. వరి పంటకు తగిన మద్దతు ధర అమలు అయ్యే విధంగా తగిన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ రైతులకు భరోసా ఇచ్చారు. కలెక్టర్ పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాదరావు , మండల వ్యవసాయ అధికారి సునీల్ కుమార్ రెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు తదితరులు ఉన్నారు.

తిరుమలను నో ఫ్లయింగ్ జోన్‌గా ప్రకటించాలి

- కేంద్ర విమానయాన శాఖ మంత్రికి టీటీడీ బి.ఆర్.నాయుడు చైర్మన్ లేఖ

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమల పుణ్యక్షేత్రంపై విమానాలు ఎగరకుండా నో ఫ్లయింగ్ జోన్ గా ప్రకటించాలని కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయు డుకు టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు లేఖ రాశారు.ఈ సందర్భంగా ఆగమశాస్త్ర నిబుధనలు, ఆలయ పవిత్రత, భద్రత, భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని తిరుమలను నో ఫ్లయింగ్ జోన్ గా ప్రకటించాలని లేఖలో పేర్కొన్నారు. తిరుమల కొండపై తక్కువ ఎత్తులో ఎగిరే విమానాలు, హెలికాప్టర్లు, ఇతర వైమానిక కార్యాకలాపాలతో శ్రీవారి ఆలయం చుట్టూ ఉన్న పవిత్రమైన వాతావరణానికి భంగం కలుగుతోందని తెలియజేశారు.తిరుమల పవిత్రత, సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడటానికి తిరు మల క్షేత్ర గగనతలాన్ని నో ఫ్లయింగ్ జోన్‌గా ప్రకటించడం ముఖ్యమైన అడుగని తెలిపారు. ఈ విషయంపై స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని లేఖలో కేంద్ర మంత్రిని టీటీడీ చైర్మన్ కోరారు.

రేణిగుంట విమానాశ్రయంలో సిఎం నారా చంద్రబాబు నాయుడుకి ఘన స్వాగతం

విశాలాంధ్ర - రేణిగుంట/ శీకాళహస్తి: చిత్తూరు జిల్లా పర్యటన నిమిత్తం శనివారం ఉదయం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఘన స్వాగతం లభించింది. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ముఖ్యమంత్రికి శ్రీకాళహస్తి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆయనకు స్వాగతం పలికిన వారిలో చంద్రగిరి శాసనసభ్యులు పులిపర్తి నాని, పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్, సత్యవేడు శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం, తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్, తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, శ్రీ కాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి తదితర అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి చిత్తూరు జిల్లా జీడీ నెల్లూరులో జరిగే ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమాలలో పాల్గొనుటకు హెలికాప్టర్ లో బయలుదేరి వెళ్లారు.

ముఖ్యమంత్రికి ముక్కంటి ప్రసాదాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు శనివారం శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి శ్రీకాళహస్తీశ్వర స్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు. చిత్తూరు జిల్లా గంగాధరనెల్లూరు పర్యటన నిమిత్తం విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును రేణిగుంట విమానాశ్రయంలో బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. ఆ తరువాత ముక్కంటి శేష వస్త్రంతో సన్మానించి ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేత రంగినేని చెంచయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.